

'బొల్లినేని'లో ఉచిత శిక్షణ

శ్రీకాకుళం రూరల్ : గెస్ట్ రిలేషన్ అసోసియేటెడ్‌గా ఉచిత శిక్షణను రాగోలులోని జెమ్స్ హాస్పిటల్ ఆవరణలోని బొల్లినేని మెడిస్కిల్స్‌లో ఇవ్వనున్నట్లు ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిహెచ్.నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నంలోని హెచ్‌పిసిఎల్ స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ సౌజన్యంతో ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కోర్సుకు ఇంటర్ పూర్తి చేసిన 18 నుంచి 27 ఏళ్ల యువతీ యువకులు అర్హులని స్పష్టం చేశారు. జనరల్ డ్యూటీ అసిస్టెంట్, బ్యూటీషియన్ కోర్సులకూ ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణా కాలంలో ఉచిత భోజనం, వసతి కల్పిస్తామని తెలిపారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు అందజేసి ఉద్యోగావకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 76809453577, 7995013422 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

కుళ్లిన క్యాబేజీ.. కాలం చెల్లిన మసాలా

- తయారీ తేదీ లేని జున్ను
- ఇవీ శ్రీకాకుళం కెఎఫ్‌సి వంటకాల్లో వాడకం
- తనిఖీల్లో గుర్తించిన ఆహార భద్రతా అధికారులు

పిజ్జా, బర్గర్లు అంటే చిన్నారుల నుంచి పెద్దల వరకు అమితంగా ఇష్టపడుతుంటారు. చికెన్ రోల్స్, ఎగ్ పఫ్‌లు అంటే లొట్టలు వేసుకుని మరీ తింటారు. ఇటీవల కాలంలో ఎక్కువగా వీటిపై ఆసక్తి చూపుతుండడంతో, వీటిని విక్రయించేందుకు ప్రత్యేకంగా సెంటర్లు పుట్టగొడుగుల్లా వస్తున్నాయి. కుళ్లిన ఆహార పదార్థాలు, కాలం చెల్లిన మసాలాలు తదితర వాటితో కొన్ని ఫుడ్ సెంటర్లు సొమ్ము చేసుకుంటున్నాయి. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నాయి. శ్రీకాకుళం నగరంలోని రామలక్ష్మణ కూడలిలో గల కెఎఫ్‌సి హోటల్‌లో అధికారులు సోమవారం చేపట్టిన తనిఖీలో విస్తుగొల్పే వాస్తవాలు బయటపడ్డాయి. అధికారులు ఆహార పదార్థాల నమూనాలను సేకరించి కేసు నమోదు చేశారు.



కెఎఫ్‌సిలో ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న ఈశ్వరి

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

ఆహార పదార్థాల నాణ్యతపై వచ్చిన ఫిర్యాదు ఆధారంగా శ్రీకాకుళం నగరంలోని కెఎఫ్‌సిలో ఆహార భద్రతా అధికారులు సోమవారం తనిఖీలు చేపట్టారు. అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఎస్.ఈశ్వరి, ఆహార భద్రతా అధికారి కె.లక్ష్మి కెఎఫ్‌సిలో ఆహార పదార్థాలను నిల్వ ఉండే రిఫ్రిజిరేటర్లు, కూల్ ఛాంబర్లను పరిశీలించారు. పిజ్జా, బర్గర్ల తయారీలో ఉపయోగించే క్యాబేజీ పూర్తిగా కుళ్లిపోయింది. జున్ను ముక్కల ప్యాకెట్‌పై కనీసం తయారీ తేదీ కూడా లేదు. చికెన్ రోల్స్‌పై వినియోగించే స్పై గార్లిక్ మయోన్నైజ్ అనే పదార్థం కాలం చెల్లిపోయింది. మాసాలా పెప్సీ డ్రింక్‌లో వాడే సీసాలోని ద్రవ పదార్థం ఎప్పుడు తయారు చేశారో కూడా తెలియదు. ఆహార పదార్థాల్లో తాము గుర్తించిన అంశాల ఆధారంగా కేసు నమోదు చేశామని అధికారులు చెప్పారు. ఆహార నమూనాలను పరీక్షలకు పంపి వచ్చిన నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆహార కల్తీపై తీవ్ర చర్చనీయాంశం

కెఎఫ్‌సిలో ఆరోగ్యానికి హాని చేసే పదార్థాలు ఉన్నట్లు అధికారుల తనిఖీల్లో తేలడంతో శ్రీకాకుళం నగరంలో తీవ్ర చర్చనీయాంశమైంది. అధికారులు కేవలం ఫిర్యాదులు వచ్చిన తర్వాతనో, ప్రభుత్వ ఆదేశాలతోనో ఆయా హోటళ్లకు వెళ్లి హడావుడి చేసి, తర్వాత వాటి ఊసే ఎత్తడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఈ ఏడాది జూన్ ఐదో తేదీన సూర్యమహల్ సినిమా హాల్‌ను తనిఖీ చేసిన అధికారులు అక్కడ అనేక లోపాలను గుర్తించారు. థియేటర్‌లో నిర్వహిస్తున్న క్యాంటీన్‌కు ఏకంగా ఫుడ్ లైసెన్స్ లేకపోవడంతో అధికారులు నోటీసులు జారీ చేశారు. ఆ తర్వాత థియేటర్ల సంగతే మరిచిపోయారు.



కుళ్లిన క్యాబేజీ

తనిఖీలు నామమాత్రం

జిల్లాలో నాణ్యత లేని, హానికర పదార్థాల విక్రయం యథేచ్ఛగా సాగుతున్నా, అధికారులు నామమాత్రపు తనిఖీలకే పరిమితమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాలో ఫుడ్ లైసెన్స్ పొందిన హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, దాబాలు రెండు వేల వరకు ఉన్నాయి. ఇవి కాకుండా అనుమతి లేకుండానే నిర్వహిస్తున్న దుకాణాలు లెక్కకు మించి ఉన్నాయి. వీటిపై అధికారులు కనీసం దృష్టిసారించడం లేదన్న విమర్శలూ లేకపోలేదు. తోపుడుబళ్లకైతే లెక్కే లేదు. ఆహార పదార్థాలు ముఖ్యంగా మాంసాహార పదార్థాలు ఆకర్షణీయంగా కనిపించడానికి రకరకాల రంగులు వినియోగిస్తున్నారు. ఆహార భద్రతా అధికారులు నమూనాలు సేకరిస్తున్న ప్రతిచోటా ఇవి హానికరమే అంటూ ల్యాబ్ రిపోర్టులు చెప్తున్నా, యథేచ్ఛగా వినియోగిస్తున్నారు. హోటళ్లు, రెస్టారెంట్లలో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను సైతం మాంసాహార ప్రియులకు అంటగడుతున్నారు.

ఇక నిషేధిత ప్లాస్టిక్ వినియోగమైతే వేరే చెప్పనక్కర్లేదు. టీ, పాలు, సాంబారు వంటి వేడి పదార్థాలను సన్నటి మందం కవర్లలో పోసి ఇస్తున్నారు. ఉప్మా, దోశ ఇలా ప్రతిదీ కాగితంపైన ప్లాస్టిక్ కవరు పరిచి ప్యాక్ చేసి ఇస్తున్నారు. మధ్యాహ్నం భోజనం, బిర్యానీ వంటి ఏ ఆహారమైనా ఎంత వేడిగా ఉన్నా ఎవరూ ఆలోచించడం లేదు. పేపరు ప్లేట్ల పేరుతో ప్లాస్టిక్ పూత కలిగినవే ఎక్కువ వాడుతున్నారు. ఇది సులువుగా ఆహారంలో కలిసి అనారోగ్యం కలిగిస్తున్నాయి. ఆహార పదార్థాల తయారీలో ఉపయోగించే ముడి సురుకుల్లో కల్తీ యథేచ్ఛగా సాగుతోంది. వాడిన మరిగిన నూనె రోజుల తరబడి ఆహార పదార్థాల తయారీలో వాడుతుండడంతో వినియోగదారులు అనారోగ్యం బారిన పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి జిల్లావ్యాప్తంగా ఉన్న హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో విస్తృతంగా తనిఖీలు చేయాలని కోరుతున్నారు.

ఎలా బయట పడిందంటే..?

శ్రీకాకుళం నగరానికి చెందిన ఓ జ్యుడీషియల్ కుటుంబం ఈనెల 14వ తేదీన కెఎఫ్‌సి నుంచి ఆహార పదార్థాలను కొని ఇంటికి తీసుకువెళ్లినట్లు తెలిసింది. ఆహారం తీసుకుంటున్న సమయంలో దుర్వాసన రావడంతో అనుమానం వచ్చి ఆహార భద్రతా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో అధికారులు సోమవారం కెఎఫ్‌సిని తనిఖీ చేసినట్లు సమాచారం.

పాఠశాలల రక్షణకే 'రణభేరి'

- 'సాల్ట్'తో విద్యా వ్యవస్థ విచ్ఛిన్నం
- యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు
- పలాసలో జాతాను అడ్డుకున్న పోలీసులు
- యుటిఎఫ్ నాయకుల అరెస్టు, విడుదల
- అరెస్టుల తర్వాత సాగిన జాతా



డప్పు కొట్టి రణభేరి జాతాను ప్రారంభిస్తున్న యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - పలాస, టెక్కలి, నందిగాం, శ్రీకాకుళం సిటీ

ప్రభుత్వ పాఠశాలల రక్షణ కోసం, విద్యార్థులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం రణభేరి జాతాను నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఈనెల 19వ తేదీ వరకు సాగే జాతాను పలాస ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద డప్పు మోగించి వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు. ఈ జాతా పలాసలో ప్రారంభమై నందిగాం, టెక్కలి, కోటబొమ్మాళి, నరసన్నపేట మండలాల్లో సాగి శ్రీకాకుళం నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయం వద్ద తొలి రోజు ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు ఒప్పందంలో భాగంగా సాల్ట్ పథకాన్ని విద్యారంగంలో తీసుకువచ్చి పాఠశాల విద్యా వ్యవస్థను విచ్ఛిన్నం చేసిందన్నారు. అదే పథకాన్ని టిడిపి కూటమి ప్రభుత్వం కొనసాగిస్తుందని విమర్శించారు. దీనివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ పెరగకపోగా, తగ్గుదల కనిపిస్తోందన్నారు. పాఠశాలలు ప్రారంభమైన తర్వాత యోగాంధ్ర పేరుతో వారం రోజులు, మెగా పిటిఎం పేరుతో 15 రోజులు, కర్మయోగి, పి-4, యాప్‌ల అప్‌లోడ్‌తోనే సమయం మొత్తం హరించబడుతోందన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనకు ప్రభుత్వం అవకాశం ఇవ్వడం లేదని విమర్శించారు. పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులను తీవ్రంగా కించపరిచే అధికారుల వైఖరి మార్చుకోవాలన్నారు. విద్యా శక్తి కార్యక్రమం ఇప్పుడు పిల్లలు అక్షరాలు నేర్పడం కాకుండా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడంగా మారిపోయిందని విమర్శించారు. బోధనకు మాత్రమే పరిమితం చేయాల్సిన ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాల చుట్టూ తిప్పుతూ ప్రభుత్వ పాఠశాలల నుంచి పిల్లలు బయటికి వెళ్లడానికి కారణం ప్రభుత్వం, ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు అని ఘాటుగా విమర్శించారు. ఇప్పటికైనా బోధన కోసం మాత్రమే ఉపాధ్యాయులను ఉపయోగించాలని బోధనేతర కార్యక్రమాలను రద్దు చేయాలని, సెల్‌ఫోన్ లేని పాఠశాల ఉండాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఆర్.మోహనరావు, రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్ కుమార్ మాట్లాడుతూ పిఆర్‌సి కమిషన్ వెంటనే నియమించాలని, డిఎ విడుదల చేయాలని, ఐఆర్ వెంటనే ప్రకటించాలని,57 మెమో ప్రాప్తికి 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరి రవీంద్ర, ఆర్.దమయంతి, జి.కోదండరాం, జిల్లా గౌరవాధ్యక్షులు కె.వైకుంఠరావు, సహాధ్యక్షులు కె.దాలయ్య, బి.ధనలక్ష్మి, కోశాధికారి బి.రవికుమార్, జెవివి రాష్ట్ర కార్యదర్శి గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

జాతాను అడ్డుకున్న పోలీసులు

యుటిఎఫ్ నాయకుల అరెస్టు, విడుదల

పలాస ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద ప్రారంభమైన రణభేరి జాతాను కాశీబుగ్గ పోలీసులు అడ్డుకున్నారు. డిఎస్‌పి వి.వెంకట అప్పారావు, సిఐ సూర్యనారాయణ పోలీసు సిబ్బందితో చేరుకుని సెక్షన్-30 అమల్లో ఉందని, జాతాకు అనుమతుల్లేవని నిలుపుదల చేశారు. తాము శాంతియుతంగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని యుటిఎఫ్ నాయకులు చెప్పినా, డిఎస్‌పి అందుకు అంగీకరించలేదు. దీంతో యుటిఎఫ్ నాయకులు జాతాను కొనసాగించేందుకు ప్రయత్నించగా... యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వరరావు, కోశాధికారి రెడ్డి మోహనరావు, రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్ కుమార్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.బాబూరావు, బి.శ్రీరామ్మూర్తితో పాటు పలువురు నాయకులను బలవంతంగా అరెస్టు చేసి కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీసుల తీరును నిరసిస్తూ యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు నినాదాలు చేశారు. రెండు గంటల పాటు స్టేషన్‌లో ఉంచిన అనంతరం సొంత పూచీకత్తుపై వారిని విడుదల చేశారు. విడుదలైన తర్వాత యుటిఎఫ్ నాయకులు జాతాను తిరిగి కొనసాగించారు. అరెస్టులను సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు ఒక ప్రకటనలో ఖండించారు.




యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బాబూరావును అరెస్టు చేస్తున్న పోలీసులు

మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలి

సిఎంకు ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక లేఖ

ప్రజాశక్తి - విశాఖపట్నం

నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలని, తక్షణమే వాటి నిర్మాణం పూర్తి చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ సోమవారం లేఖ రాశారు. నిర్మాణం చేపడుతున్న అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మెడికల్ కాలేజీ పనులను కూటమి ప్రభుత్వం అర్ధాంతరంగా నిలిపివేసి, నిర్మాణ సామగ్రిని అక్కడ నుండి తరలించిందని, ప్రస్తుతం ఆ నిర్మాణాలన్నీ తుప్పు పట్టే దశలో ఉన్నాయని తెలిపారు. దీనివల్ల ఇప్పటికే వెచ్చించిన ప్రజాధనం వృథా అవుతోందని పేర్కొన్నారు. తాజాగా ఇలాంటి 10 మెడికల్ కాలేజీలను పిపిపి పద్ధతిలో నిర్వహిస్తామని, అందులో నాలుగు మొదటి దశలో పూర్తి చేస్తామని కూటమి ప్రభుత్వం జిఓ 590 జారీ చేసిందని, పిపిపి పద్ధతిలో మెడికల్ కాలేజీలు నిర్వహించడం సమర్థనీయం కాదని పేర్కొన్నారు. అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించేది విద్య అని, అందులోనూ ఉన్నత విద్యలో అత్యంత విలువైనది వైద్య విద్య అని, దీనిని అన్ని తరగతుల ప్రజలకు అందుబాటులో ఉంచేలా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని తెలిపారు. దీనిని ప్రైవేటీకరించడమంటే వైద్య విద్యతో పాటు మెడికల్ కాలేజీకి అనుబంధంగా ఉండే వైద్యాన్ని కూడా ప్రైవేటీకరించడమే అవుతుందని పేర్కొన్నారు. దీనిని ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తేనే దేశంలోని పేద, సామాన్య విద్యార్థులకు విద్య అందుబాటులో ఉంటుందని తెలిపారు. మెడికల్ కాలేజీలో దేశంలోని ఏ ప్రాంతానికి చెందిన విద్యార్థులైనా నీట్ ప్రవేశ పరీక్ష ద్వారా ప్రవేశం పొందవచ్చని, దీని దృష్ట్యా కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులతో రాష్ట్రంలోని అన్ని మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను పున్ణ ప్రారంభించి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి చేశారు.



భాషా, సాహితీ శిఖరం ఆచార్య 'రోణంకి'

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

గొప్ప అధ్యాపకునిగా, అనువాదకునిగా, రచయితగా ఖ్యాతిగాంచిన ఆచార్య రోణంకి అప్పలస్వామి కళింగాంధ్రలో పుట్టడం గర్వకారణమని వక్తలు అభిప్రాయపడ్డారు. బహూ భాషల్లో ప్రావీణ్యం సంపాదించి తెలుగు నేలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన సాహితీ మేరు శిఖరమని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం, చిగురుపల్లి చంద్రకళ స్మారక వేదిక సంయుక్తంగా ఆచార్య రోణంకి అప్పలస్వామి 116వ జయంతోత్సవ కార్యక్రమాన్ని వర్సిటీలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎయు వైస్ ఛాన్సలర్ కె.ఆర్ రజని మాట్లాడుతూ సాహిత్య వారసత్వం సమాజానికి అందించిన గొప్ప రచయిత రోణంకి అని అన్నారు. అనేక రచనలు ఇతర భాషల్లోకి అనువదించి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ ఆంగ్ల విభాగ పూర్వ అధ్యాపకులు వి.సి సుధీర్ మాట్లాడుతూ అప్పలస్వామిలో అధ్యాపకుడే కాకుండా ఉత్తమ సాహితీ విమర్శకుడు, సృజనాత్మక రచయిత ఉన్నారన్నారు. అప్పలస్వామి రచనలపై మరిన్ని అధ్యయనాలు జరగాలన్నారు. ప్రముఖ శిల్పి దివిలి అప్పారావు మాట్లాడుతూ తాను రూపొందిన అప్పలస్వామి విగ్రహాన్ని టెక్కలిలో 1998లో ప్రముఖ సాహితీవేత్త రావూరి భరద్వాజ చేతుల మీదుగా ఆవిష్కంచబడడం మధుర జ్ఞాపకమన్నారు. ప్రముఖ రచయిత అట్టాడ అప్పలనాయుడు మాట్లాడుతూ సాహిత్య పఠనానికే జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు అప్పలస్వామి మాస్టారు అని అన్నారు. సభాధ్యక్షులు, చిగురుపల్లి చంద్రకళ స్మారక వేదిక కన్వీనర్ సిహెచ్.ప్రభాకరరావు మాట్లాడతూ పలు భాషలను ఔపోషణ పట్టిన రోణంకికి రావాల్సిన గుర్తింపు లభించకపోవడం విచారకరమన్నారు. వచ్చే ఏడాది జయంతి నాటికి అప్పలస్వామిపై వెలువడిన రచనలు, సమగ్ర సమాచారంతో కూడిన సంకలనాన్ని మా వేదిక ద్వారా ముద్రించే ప్రయత్నం చేయబోతున్నామని తెలిపారు. వర్సిటీ రిజిస్ట్రార్ బి.అడ్డయ్య, ఎపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భానుమూర్తి, సాహితీ స్రవంతి జిల్లా కన్వీనర్ కె.శ్రీనివాసు, అధ్యాపకులు రోణంకి శ్రీనివాస్, కె.భుజంగరావు, కె.ఉదయ్ కిరణ్ తదితరులు మాట్లాడారు. తొలుత ఆచార్య అప్పలస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో సాహితీ అభిమానులు, రచయితలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టెక్కలి : సాహిత్య సాంస్కృతిక సమాఖ్య, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న అప్పలస్వామి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సమాఖ్య అధ్యక్షులు బొడ్డ అయ్యబాబు, విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షులు రోణంకి రామచంద్రరావు, ప్రముఖ రచయిత అట్టాడ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిఆర్ఎయు వైస్ ఛాన్సలర్ రజని

కార్గో ఎయిర్‌పోర్టు ఎవరి కోసం..?

- బలవంతంగా ముందుకెళ్తే ప్రజా ప్రతిఘటన
- వామపక్ష, ప్రజాసంఘాల నాయకుల హెచ్చరిక



ర్యాలీ నిర్వహిస్తున్న వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు

ప్రజాశక్తి - మందస

కార్గో ఎయిర్‌పోర్టు పేరుతో ప్రజల ఆస్తులను కార్పొరేట్ కంపెనీ ఆస్తులుగా మార్చడానికి ఎందుకు పూనుకుంటున్నారో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రజలకు సమాధానం చెప్పాలని సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శులు డి.గోవిందరావు, చాపర వెంకటరమణ, తాండ్ర ప్రకాశరావు, రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.మోహనరావు డిమాండ్ చేశారు. మందస మండలం బాహడపల్లిలో బలవంతపు భూసేకరణ ఆపాలని, కార్గో ఎయిర్‌పోర్టు రద్దు చేయాలని కోరుతూ కార్గో ఎయిర్‌పోర్టు వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కొమర వాసు, జోగి.అప్పారావు ఆధ్వర్యాన సోమవారం ర్యాలీ నిర్వహించిన అనంతరం నిర్వహించిన సభలో వారు మాట్లాడుతూ కేంద్ర మంత్రి కార్పొరేట్ కంపెనీల పక్షాన ఉంటారా, ప్రజల పక్షాన ఉంటారా అని ప్రశ్నించారు. కార్గో ఎయిర్‌పోర్టు పేరుతో దోపిడీకి పాల్పడితే ప్రజల ప్రతిఘటన తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశంలో ఎయిర్‌పోర్టులకు అనుబంధంగా కార్గో ఎయిర్‌పోర్టులు ఉన్నాయని, ఇక్కడ మాత్రం ప్రత్యేకంగా ఎవరి ప్రయోజనాల కోసం నిర్మిస్తున్నారని ప్రశ్నించారు. దేశంలోనే అతి పెద్ద ఎయిర్‌పోర్టు అయిన ఢిల్లీ కార్గో ఎయిర్‌పోర్టుకి 150 ఎకరాలు మాత్రమే ఉందని తెలిపారు. ఇక్కడ మాత్రం 1400 ఎకరాలు అని చెప్తున్నా, సుమారు మూడు వేల ఎకరాలు కొండలతో సహా ఎవరి ప్రయోజనాల కోసం కేటాయిస్తున్నారని వారు ప్రశ్నించారు. ఒకవైపు కొవ్వాడ అణువిద్యుత్కేంద్రం, మరోవైపు వెన్నెలవలస వద్ద థర్మల్ పవర్‌ప్లాంట్, ఇటువైపు కార్గో ఎయిర్‌పోర్టు పేరుతో జిల్లాని కార్పొరేట్ కంపెనీలకి ముక్కముక్కలుగా అప్పజెప్పడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటున్నాయని, దీనికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్గో ఎయిర్‌పోర్టు ప్రతిపాదనను వెంటనే రద్దు చేస్తున్నట్లు ప్రకటించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జీడిరైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్, పలు ప్రజాసంఘాల నాయకులు కె.బాలాజీరావు, పోతనపల్లి కుసుమ, సర్పంచ్ పొట్టి ధర్మారావు, హేమారావు చౌదరి, సాలిన జగన్ తదితరులు పాల్గొన్నారు.

'నారాయణ' విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

- జెసికి ఎస్ఎఫ్ఐ నాయకుల ఫిర్యాదు
- 'మీకోసం'కు 81 వినతులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తున్న నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పి.పవిత్ర, పి.ఖగేష్ తదితరులు జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌కు ఫిర్యాదు చేశారు. నగరంలోని జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన 'మీకోసం'కు జిల్లావ్యాప్తంగా పలు సమస్యలపై 81 వినతులు వచ్చాయి. విద్యార్థులపై మానసిక ఒత్తిడి పెంచుతూ, అధిక ఫీజులు, అనుమతుల్లేని భవనాల్లో నిర్వహిస్తున్న నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ కళాశాలలకు ఒక నిబంధన, ప్రైవేట్ కళాశాలలకు మరో నిబంధన అమలు చేస్తున్నారని విమర్శించారు.

జిల్లాలో ఎరువుల కొరత సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. మెలియాపుట్టి మండలం సూర్జిని గ్రామంలో దుర్గమ్మ కొండపై గ్రానైట్ క్వారీ రద్దు చేయాలని స్థానికులు ఫిర్యాదు చేశారు. శ్రీకాకుళం రూరల్ మండలం పెద్ద గణగళ్లవానిపేట వద్ద సముద్రంలో నాగావళి నది కలిసే చోట కోతకు గురవుతోందని, రాతి కట్టడాలు ఏర్పాటు చేయాలని ఆ గ్రామస్తులు కోరారు. గ్రామ పరిధిలోని అక్రమ రొయ్యల చెరువలను తొలగించాలని ఫిర్యాదు చేశారు. వైద్యారోగ్యశాఖలో నందిగాం, గుత్తావల్లి, మందస, ఎం.ఎస్ పిల్లి, ఎల్.ఎన్ పేట స్టాఫ్ నర్సులను బదిలీ చేసినా, రిలీవ్ చేయలేదని ఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హనుమంతు సాయిరాం ఫిర్యాదు చేశారు. ఆధార్ కార్డు తప్పుడు సీడింగ్ నుంచి విద్యుత్ మీటర్లు తొలగించినా, తనకు ప్రభుత్వ పథకాలు అందడం లేదని ఎచ్చెర్ల మండలం గాడుపేటకు చెందిన ఆటో డ్రైవర్ గోవింద ఫిర్యాదు చేశారు. శ్రీకాకుళం నగరం లెప్రసీ కాలనీకి చెందిన కరుణ సమాజం సభ్యులు పాపారావు, జనార్ధన్ తదితరులు అంత్యోదయ అన్న యోజన పథకంలో 35 కిలోల బియ్యం ఇచ్చేవారని, ప్రస్తుతం ఐదు కిలోలుగా మార్చారని ఫిర్యాదు చేశారు. రేషన్‌కు బయోమెట్రిక్ కావడం లేదని, విఆర్‌ఒ లాగిన్‌తో సకాలంలో అందజేయడం లేదని చెప్పారు. కవిటి మండలం నెలవంక పాఠశాలలో చదువుతున్న తమ పిల్లలకు తల్లికి వందనం అందలేదని, రేషన్ కార్డులో లోపాలు ఉన్నాయని తల్లులు ఫిర్యాదు చేశారు. మందస మండలంలో వెలుగు క్షేత్రస్థాయి ఉద్యోగులు అవినీతికి పాల్పడ్డారని ధనలక్ష్మి అనే మహిళ ఫిర్యాదు చేశారు. ఎల్.ఎన్ పేటలో రీ సర్వేలో రెండెకరాల భూమిని గ్రామకంఠంగా చూపిస్తుండడంతో, ప్లాట్లు కొన్న వారు ఇబ్బంది పడుతున్నారని బాధితులు ఫిర్యాదు చేశారు. పోలాకి మండలం కొత్తరేవు పంచాయతీలో ఉపాధి హామీ వేతనాలను పోస్టాఫీసులో సిబ్బంది అక్రమంగా తీసేస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేశారు. వీటితో పాటు పలు సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. అర్జీలు సత్వరమే పరిష్కరించాలని జెసి అధికారులను ఆదేశించారు. అర్జీల స్వీకరణలో అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, డిఆర్‌ఒ ఎం.వెంకటేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డిఆర్‌డిఎ పీడీ కిరణ్ కుమార్, జెడ్‌పి సిఇఒ శ్రీధర్ రాజా తదితరులున్నారు.




ధర్నా చేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది

రిమ్స్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

రిమ్స్ కాంట్రాక్టు కార్మికులకు ఎంఐయు ప్రకారం వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, సిఐటియు టౌన్ కన్వీనర్ ఆర్.ప్రకాశరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రిమ్స్ సెక్యూరిటీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వద్ద సెక్యూరిటీ సిబ్బంది సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెక్యూరిటీ సిబ్బంది ఆకలితో అలమటిస్తున్నా కార్పొరేట్ సెక్యూరిటీ కాంట్రాక్టర్, అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కార్పొరేట్ సెక్యూరిటీ కాంట్రాక్టర్ కార్మికులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రభుత్వాస్పత్రిలో 15 ఏళ్లుగా సెక్యూరిటీ గార్డులుగా సేవలు అందిస్తున్న కార్మికులకు ప్రతినెలా చట్ట ప్రకారం 5లోగా వేతనాలు చెల్లించాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంపుదల చేయాలన్నారు. ఈ నిరసనకు సిఐటియు సీనియర్ నాయకులు ఎం. గోవర్ధనరావు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో రిమ్స్ నాయకులు బి.రామారావు, ఎం.సూర్యనారాయణ, పి.సతీష్, జె.వెంకటరమణ, జి.లక్ష్మణరావు, జి.అప్పన్న, ఎం.శ్రీను, ఎస్.సురేష్, సత్యనారాయణ, కుమార్, చంద్రశేఖర్, ఎం.మాధవి, రాజేశ్వరి పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

మున్సిపల్ కార్మికుల సమస్యలపై వినతి

శ్రీకాకుళం సిటీ: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సిఐటియు గౌరవాధ్యక్షులు ఆర్.ప్రకాశరావు అన్నారు. ఈ మేరకు నగర కార్పొరేషన్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాద్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12వ పిఆర్‌సి కమిటీని నియమించాలన్నారు. గత నెలలో ఇంజినీరింగ్ కార్మికు లు పది రోజులు, పారిశుధ్య కార్మికులు ఏడు రోజులు సమ్మె చేశారని, సమ్మెకాలపు జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. 20 నుంచి 25 ఏళ్ల సర్వీసు ఉన్న వారికి రూ.21 వేలు జీతం చెల్లించాలన్నారు. పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలన్నారు. ఖాళీల భర్తీలో వీరికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. చెత్త తరలించే వాహనాల డ్రైవర్లకు చెల్లిస్తున్న విధంగా జిఒ ఎంఎస్ నంబరు 36 ప్రకారం రూ.24,500లు జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రాట్యూటీ చెల్లింపు, పదవీవిరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలన్నారు. పట్టణ విస్తరణ మేరకు కార్మికుల సంఖ్యను పెంచా లన్నారు. చట్టబద్ధమైన సెలవులు, రక్షణ పరికరాలు భద్రతా సౌకర్యాలు సకాలంలో అందించాలన్నారు. కార్యక్రమంలో ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.గణేష్, ఎస్.బలరాం, కమిటీ సభ్యులు ఎ.శంకర్, ఎ.రాము, డి.యుగంధర్, ఎ.జనా, ఎ.జ్యోతిప్రసాద్, డి.లక్ష్మి, పి.మల్లమ్మ, కె.గణేష్, జె.బుజ్జేశ్వరరావు పాల్గొన్నారు.

డిఎస్‌సి తుది జాబితా విడుదల

శ్రీకాకుళం సిటీ : డిఎస్‌సి తుది జాబితా రాష్ట్ర విద్యాశాఖ సోమవారం విడుదల చేసింది. జిల్లాలో 543 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయగా, 535 మందితో జాబితా విడుదల చేశారు. ఆగస్టులో ధ్రువీకరణ పత్రాలు పరిశీలించి అన్‌లైన్ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తదుపరి కౌన్సెలింగ్ ఉంటుందని జిల్లా విద్యాశాఖాధికారి రవిబాబు తెలిపారు. విద్యాశాఖ వెబ్‌సైట్‌లో జాబితా అందుబాటులో ఉంచిందన్నారు.

ఇంజినీర్లు నవ సమాజ నిర్మాతలు


మాట్లాడుతున్న మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు

మాజీ మంత్రి ధర్మాన

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

ఇంజినీర్లు నవ సమాజ నిర్మాతలని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. నగరంలో అరసవల్లి సమీపంలోని ఎల్ఎస్ ఫంక్షన్ హాల్లో క్రసా ఆర్గనైజేషన్ అధ్యక్షులు ముని శ్రీనివాసరావు ఆధ్వర్యాన సోమవారం ఇంజినీర్స్ డే వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశ ప్రగతి కోసం నిరంతరం ఇంజినీర్లు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ సివిల్ వర్కుల్లో అవినీతి రహితంగా, నాణ్యతతో పనులు చేపట్టాలని చెప్పారు. అభివృద్ధిలో రాజకీయ జోక్యం, అవినీతి ఉండకూడదని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధి రమేష్‌చక్రవర్తి పాల్గొన్నారు.

విశ్వేశ్వరయ్యకు నివాళి

గాంధీ మందిర స్మృతివనంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం, లయన్స్ క్లబ్ హర్షవల్లి సంయుక్తంగా నిర్వహించిన వేడుకలలో ఇంజినీర్ బృందాన్ని సన్మానించారు. అనంతరం లయన్ సింధూర, లయన్ జరాజం లక్ష్మణరావు, లయన్ హరికృష్ణప్రసాద్, లయన్ వి. జగన్నాథం ఇంజినీర్స్ డే ప్రాధాన్యతను వివరించారు.

పాలిటెక్నిక్ కళాశాలలో...

స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నారాయణరావు అధ్యక్షతన ఇంజినీర్స్ డే నిర్వహించారు. విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేశారు. విశ్రాంత డిఇఇ, పంచాయతీ రాజ్‌శాఖ పి.ధర్మారావు పాల్గొన్నారు.

టెక్కలి రూరల్ : టెక్కలి ఐతమ్ ఇంజినీరింగ్ కళాశాలలో భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజినీర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ట్రిపుల్ ఐటి డైరెక్టర్ డాక్టర్ కె.వి.జి.డి.బాలాజీ ముఖ్య అతిథిగా హాజరై విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో డిప్లొమా విద్యార్థుల కోసం పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు, ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం ఇన్నోవేషన్ సమ్మిట్ నిర్వహించారు. విద్యార్థులు వినూత్న ఆలోచనలతో ప్రాజెక్టులు, మోడల్స్ ప్రదర్శించారు. పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, సివిల్ విభాగాధిపతి డాక్టర్ పి.దినకర్ డాక్టర్ డి.విష్ణుమూర్తి పాల్గొన్నారు.



టెక్కలి రూరల్ : విగ్రహం వద్ద నివాళ్లర్పిస్తున్న 'ఐతమ్' అధ్యాపకులు


విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఇంజినీర్లు

కవిటి: మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని కవిటి కళ్యాణి ఆంగ్ల పాఠశాలలో ఇంజినీర్స్ డే నిర్వహించారు. ప్రిన్సిపల్ బిందుమాధవి, ఎఐ రాజేశ్వరి జ్యోతి ప్రారంభించి ఆయనచిత్రపటానికి పూలమాల్లర్పించారు. గణిత ఉపాధ్యాయులు సంతోష్ ఎంవి జీవితం, సేవలను వివరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బూర్జ : ఇంజనీర్స్ డే సందర్భంగా హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ ఎం.రాంప్రసాద్ అవార్డు అందుకున్నారు. ఈ ఏడాది రక్తదానం ఏర్పాటు చేసి 13 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో పీడీ అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.

అల్లెన పాఠశాలకు మళ్లీ తాళం

● యుపి పాఠశాలగా కొనసాగించాలని డిమాండ్ ● కొనసాగిస్తామన్న డిఇఒ

ప్రజాశక్తి- బూర్జ

మండలంలోని అల్లెన యుపి పాఠశాలకు సోమవారం మళ్లీ తాళం వేశారు. గత కొన్నేళ్లుగా అల్లెనలో యుపి ప్రాథమిక పాఠశాల కొనసాగింది. ఇటీవల 6,7,8 తరగతులను సుమారు పది కిలోమీటర్ల దూరంలో ఉన్న పాలవలస జిల్లా పరిషత్‌కు ప్రభుత్వం తరలించింది. దీంతో శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులు యుపి పాఠశాలగా కొనసాగించాలని తాళం వేశారు. సాయంత్రం వరకూ అలాగే కొనసాగింది. ఉపాధ్యాయులు విధులు ముంగించుకుని ఇంటికి వెళ్తే సమయంలో తాళాలు తీసుకుని వెళ్లిపోయారు. సోమవారం ఉదయం ఉపాధ్యాయులు రావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు వారిని బయటకు పంపించి మళ్లీ తాళం వేశారు. అనంతరం ఎనిమిదో తరగతి వరకు కొనసాగిస్తేనే తాళం తెరుస్తామని నిరసన తెలిపారు. వేరే పాఠశాలకు తమ పిల్లలను పంపించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. పాఠశాల ముందు ఉన్న సరస్వతి దేవీ విగ్రహం వద్ద ధర్నా చేపట్టారు. పాఠశాలను కొనసాగించాలని ప్రజాప్రతినిధులను, ఉన్నతాధికారులను ఎన్నోసార్లు వినతి పత్రాలు అందజేసినా తీరు మారలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పిల్లలను ఇతర ప్రాంతాలకు తరలించేటప్పుడు ఎన్నో ఇబ్బందులు ఉంటాయని, గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల కొనసాగితే బాగుంటుందని తెలిపారు.

కొనసాగిస్తాం : డిఇఒ

విషయం తెలుసుకున్న డిఇఒ ఎ.రవిబాబు మధ్యాహ్నం పాఠశాల వద్దకు చేరుకుని గ్రామస్తులతో మాట్లాడారు. టెక్నికల్ సమస్య కారణంగా విద్యార్థుల నమోదు ఆగిందని, నాలుగు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని, గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలను కొనసాగిస్తామని తెలిపారు.


స్కూల్ ఆవరణలో ఉన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

అయితే 6 7 8 తరగతులకు రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించలేదని, డిప్యూటేషన్‌పై రోజూ ఇద్దరు ఉపాధ్యాయులను పంపిస్తామని హామీ ఇచ్చారు. అలాగే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తామని తెలిపారు

సాయంత్రం తెరుచుకున్న పాఠశాల

డిఇఒ ఇచ్చిన హామీపై గ్రామస్తులు తాళం తీసి పాఠశాలను తెరియారు. అనంతరం యథావిధిగా కొనసాగింది. కార్యక్రమంలో డిప్యూటీ డిఇఒ విజయలక్ష్మి, ఎంఇఒలు శ్యాంసుందర్, ధనుంజయ్‌రావు, ఇన్‌ఛార్జి ఎస్ఐ హైమావతి, సర్పంచ్ జడ్డు మహేశ్వరరావు, ఎ.ఆనందం, పొగిరి ఆనందరావు పాల్గొన్నారు.


ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్‌పి మహేశ్వర రెడ్డి

అర్జీల పరిష్కారానికి చర్యలు

ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

పబ్లిక్ గ్రీవెన్స్ సెల్‌లో స్వీకరించే అర్జీలు త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టి సత్వరమే ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని ఎస్‌పి కె.వి.మహేశ్వర రెడ్డి వెల్లడించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదులు స్వీకరణ వేదిక కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సత్వర పరిష్కారానికి పోలీసు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. వచ్చిన 55 ఫిర్యాదుదారులు తమ వినతిపత్రాలను అందజేశారు. అర్జీలు స్వీకరించిన వినతలను ఎస్‌పి స్వయంగా పరిశీలించి, సానుకూలంగా స్పందించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో తక్షణమే ఫోనులో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని అక్కడికక్కడే ఆదేశించారు. చట్ట ప్రకారం విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని, పరిష్కార చర్యలపై నివేదికను పోలీసు కార్యాలయానికి అందజేయాలని సూచించారు.

విశ్రాంత హోంగార్డుకు సన్మానం

విశ్రాంత హోంగార్డు తిరుపతిరావుకు ఎస్‌పి సన్మానించి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. తక్షణ ఆర్థిక చేయూతగా రూ.ఐదు వేలు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎఒ సిహెచ్ గోపీనాథ్, ఆర్ఎస్ఐ వెంకట రమణ, కార్యాలయాల సిబ్బంది హరహరరావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై కొట్లాట కేసు కొట్టివేత

ప్రజాశక్తి- పొందూరు

ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌తో పాటు మరో 30 మందిపై స్వగ్రామం పెనుబర్తిలో 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో నమోదైన కొట్లాట కేసును సోమవారం పొందూరు జూనియర్ సివిల్‌జడ్జి బి.జ్యోత్స్న కొట్టివేశారు. గత ప్రభుత్వంలో స్థానిక ఎన్నికల సమయంలో చోటుచేసుకున్న వివాదంపై పోలీసులు కొట్లాట కేసును నమోదు చేశారు. దీనికి సంబందించి అప్పటి టిడిపి జిల్లా అధ్యక్షునిగా ఉన్న కూన రవికుమార్‌తో పాటు మరో 30 మందిపై కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి వాది, ప్రతివాదిల వాదనలు విన్న జడ్జి సరైన సాక్ష్యాధారాలు లేకపోవడంపై కేసును కొట్టివేస్తూ తీర్పును ఇచ్చారు.


సన్మానిస్తున్న సంఘ నాయకులు

మోహనరావు సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

విద్యావేత్త, జిల్లా తూర్పు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు సురంగి మోహనరావు, ఆయన సతీమణి నిర్మలాదేవి అమెరికాలో పర్యటించారు. ఇటీవల జిల్లాకు చేరుకున్న నేపథ్యంలో ఆదివారం రాత్రి జిల్లా తూర్పు కాపు సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆత్మీయ అభినందన సత్కారం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ నాయుడు మాట్లాడుతూ దేశ విదేశాల్లో తెలుగు వారి సాంస్కృతి, సాంప్రదాయాలు చాటిచెప్పి పేదరికాన్ని రూపుమాపేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న పి 4 కార్యక్రమాన్ని ప్రవాసాంధ్రులకు తెలియజేసిన వ్యక్తి మోహనరావు అని కొనియాడారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు లంక గాంధీ, శాసపు జోగినాయుడు, కిల్లారి నారాయణరావు, పడాల తమ్మినాయుడు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సుబ్బారావు

'గాండ్ల'కు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం

గాండ్ల తెలుకుల సామాజిక తరగతికి కార్పొరేషన్ లేకపోవడం బాధాకరమని, దీన్ని సాధించుకోవడానికి కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో రాజకీయాలకతీతంగా పోరాటం చేద్దామని అఖిల గాండ్ల తెలుకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గ్రోసు సుబ్బారావు పిలుపునిచ్చారు. అరసవల్లి రోడ్డులో ఉన్న సన్ రైజ్ హోటల్‌లో ఆదివారం అఖిల గాండ్ల తెలుకుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొమనాపల్లి లక్ష్మణ్‌ప్రసాద్ అధ్యక్షతన రాష్ట్ర కార్యనిర్వాహక కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు, విశిష్ట అతిథిగా చిత్తూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ గౌని వాణీశ్రీనివాసరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొర్రా మధుసూదన్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నరవ అనంతం, కార్యవర్గ ప్రతినిధులు గిద్దలూరు ప్రభాకరరావు, గార్లదిన్నె నాగరాజు, బచ్చల పుల్లయ్య, తిరుపతి హరిగోపాల్ పాల్గొన్నారు.

తొమ్మిది బైక్‌లు స్వాధీనం

కొత్తూరు : మండలంలోని కర్లెమ్మలో సోమవారం వేకువ జామున ఎస్ఐ మహమ్మద్ అమీర్ ఆలీ ఆధ్వర్యాన కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా నాటుసారా, అక్రమ మద్యం, గంజాయి, వంటి మత్తు పదార్థాల సెర్చ్ నిర్వహించారు. ఆపరేషన్‌లో భాగంగా ఎటువంటి పత్రాలు లేని 9 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో హెచ్‌సి కోటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.


కార్డాన్‌సెర్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

ఎమ్మెల్యే దృష్టికి విద్యారంగ సమస్యలు


సోంపేట : వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి- మెళియాపుట్టి

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ చేపడుతున్న నిరసన వారం'లో భాగంగా ఎపిటిఎఫ్ మండల నాయకులు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టికి విద్యా రంగ సమస్యలను తీసుకెళ్లారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బి. డిల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జె.ధర్మారావు, ఉపాధ్యాయులు అప్పలరాజు, రామారావు, తులసి, వెంకటరావు, నారాయణమూర్తి, చిన్నారావు, శ్రీరాములు, యోగేశ్వరరావు, రవికుమార్, ప్రసాదరావు పాల్గొన్నారు.

బోధనకే పరిమితం చేయాలి

సోంపేట : ఉపాధ్యాయులకు బోధనకే పరితం చేయాలని ఎపిటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టి తహశీల్దార్ అప్పలస్వామికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.భీమారావు, ఎస్.చాణక్య, జి.రాజేష్, పైడి శ్రీరామ్మూర్తి, ఎ.ఢిల్లీరావు, కిరణ్‌కుమార్, సుందరరావు, దువ్వ వైకుంఠరావు, చంద్రశేఖర్, జి.సోమేశ్వరరావు, నయన్ పండా, అప్పారావు పాల్గొన్నారు.

యాప్‌తో లావాదేవీలు సరళతరం

ఆమదాలవలస : 'మన డబ్బులు మన లెక్కలు' యాప్‌తో స్వయం సహాయక సంఘాల సభ్యుల లావాదేవీలు సరళతరం కానున్నాయని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. మండలంలోని దూసి ఆర్ఎస్‌లో సెర్ప్ ఆధ్వర్యాన ఎపిఎం జి.నారాయణరావు అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఆర్థిక వ్యవహారాల్లో ముందంజలో ఉన్నా.. అవగాహన లోపం వల్ల చిన్నచిన్న సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అన్నారు. ఈ సమస్యలను నివారించడానికి ప్రభుత్వం మన డబ్బులు మన లెక్కలు యాప్ ను ప్రవేశపెట్టిందని వివరించారు. ముందుగా మండలంలోని అక్కివరంలో పశు వైద్య శాఖ ఆధ్వర్యాన నిర్వహించిన గాలికుంటు వ్యాధి టీకాలు పశువులకు వేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రోణంకి వెంకటరావు, పశు వైద్యాధికారి మెట్ట జోత్స్న టిడిపి మండల అధ్యక్షులు నూక రాజు, టిడదిపి నాయకులు బెండి రామ్మోహనరావు, కూన అమ్మాజీ, తాండ్ర హరి, పొన్నాడ గణపతి, తమ్మినేని అప్పలనాయుడు, సెర్ప్ డిపిఎం రవి పాల్గొన్నారు.

లావేరు : మండల కేంద్రంలోని వెలుగు ఆధ్వర్యాన స్వయంశక్తి సంఘాలకు మన డబ్బులు-మన లెక్కలు కార్యక్రమంపై ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిఎం సహాయ నిధి చుక్కును కేశవరాయనిపాళెంకు చెందిన లండ శ్రవని లతకు రూ.67,983, అదపాకకు చెందిన రామారావుకు రూ.40 వేలు చెక్కులను అందజేశారు. అనంతరం మహిళలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి సురేష్, వెలుగు డిపిఎం ఐ.బి.మోహనరావు, డిసిఎంఎస్ చైర్మన్ చౌదరి అవినాష్, ఎంఎంఎస్ అధ్యక్షులు వై.మల్లేశ్వరి, తహశీల్దార్ జి.ఎల్.ఇ.శ్రీనివాసరావు, ఎపిఎం బి.వి.సుబ్బయ్యనాయుడు పాల్గొన్నారు.


లావేరు : మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

యూరియా సరఫరాపై అపోహలొద్దు

పొందూరు: యూరియా, ఎరువుల సరఫరాపై రైతులు ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని పియుసి చైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండల కేంద్రంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. రైతులకు సకాలంలో ఎరువులను అందజేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చర్యలు తీసుకున్నారని అన్నారు. సకాలంలో ఎరువులు రాష్ట్రానికి చేరు కుంటాయని పేర్కొన్నారు. దీనిపై వైసిపి లేనిపోని ఆరోపణలు చేస్తూ రైతులను రెచ్చగొట్టడానికి చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అన్నారు. అనంతరం పొందూరు పట్టణంలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించారు. ఈయనతో పాటు టిడిపి మండల అధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహన్, తెలుగు యువత జిల్లా కార్యదర్శి బలగ శంకరభాస్కరరావు, పట్టణ అధ్యక్షుడు అనకాపల్లి చిన్న రంగా, టిడిపి మండల ఉపాధ్యక్షుడు బాడాన గిరి, కండాపు శ్రీని వాసరావు, గణపతి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

సామాజిక రచనలు అవసరం



మాట్లాడుతున్న అప్పలనాయుడు

టెక్కలి: ప్రస్తుత సమాజంలో ప్రజలకు చైతన్యాన్ని కల్పిస్తూ అవగాహన కల్పించే క్రమంలో సామాజిక రచనలు అవసరమని కేంద్ర సాహిత్య అకాడమీ సలహా మండలి మాజీ సభ్యులు, రచయిత అట్టాడ అప్పలనాయుడు అభిప్రాయపడ్డారు. సాహిత్య సాంస్కృతిక సమైక్య ఆధ్వర్యాన స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో సోమవారం సాహిత్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రచనల్లో సామాజిక స్పృహ ఉండాలన్నారు. జర్నలిజం కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గుంట లీలావరప్రసాద్ మాట్లాడుతూ సమకాలీన సమస్యలతో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను కథలుగా రూపొందించి వాటికి పరిష్కారం చూపించే రచనలు అవసరమన్నారు. అనంతరం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రుంకు జనార్ధనరావు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు మార్పు నారాయణమూర్తి, బెందాళం రత్నం, నాగళ్ల రమేష్‌లను సన్మానించారు. సమాఖ్య అధ్యక్షులు బొడ్డ అయ్యబాబు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షులు రోణంకి రామచంద్రరావు, కె.ధనుంజయరావు, విశ్రాంత ఉద్యోగులు సంఘ గౌరవాధ్యక్షులు జి.వి.రెడ్డి మాస్టర్, వీరస్వామిరెడ్డి, ఆంధ్రాస్టాలిన్, ఆర్.వి.రమణమూర్తి, చిలుకు కృష్ణారావు, మూల తాతయ్య, ప్రధాన హరిచంద్రరావు పాల్గొన్నారు.

నైపుణ్యాలు పెంచుకుంటే ఉపాధి మెరుగు

ఎమ్మెల్యే రమణమూర్తి

ప్రజాశక్తి- నరసన్నపేట

యువత నైపుణ్యాలు పెంచుకుంటే వారి ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని, నియోజకవర్గంలో యువతను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వీలుగా శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాలలో త్రెడ్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆధర్యాన సోమవారం నిర్వహిస్తున్న పారిశ్రామిక శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల విస్తరణ కు రూపొందించిన ర్యాంపు పథకం ద్వారా ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకో వాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ సిహెచ్.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఉపాధి కోసం ఎదురుచూస్తున్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణ అనంతరం పరిశ్రమలు నెలకొల్పడానికి వీలుగా బ్యాంకు రుణాలు అందించే ప్రయత్నం చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంఎస్ఎంఇ జిల్లా ప్రతినిధి అరుణకుమార్, పట్టణ టిడిపి ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమణమూర్తి

ఉద్యోగాలకు 23 మంది ఎంపిక

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

మండలంలోని శివాని కళాశాల ఇంజినీరింగ్‌లో హైదరాబాద్‌కు చెందిన స్ప్రింట్‌ఎం టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ, ఎడ్యుట్రేషన్ జెంట్రోబైట్ సొల్యూషన్స్ సౌజన్యంతో సోమవారం క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో 23 మంది ఎంపిక ఎంపికయ్యారు. ఈ ఎంపికలను స్ప్రింట్‌ఎం సంస్థకు చెందిన హెచ్‌ఆర్ అధికారులు వెంకటచక్రవర్తి, డి.ఇంద్రాణి నిర్వహించారు. కళాశాల టిపిఒ బి.ప్రసాదరావు, ఎం.శ్రీనివాసరావు నాయుడు, సుధారాం, సాయి రాజేష్ కుమార్ పర్యవేక్షనలో చేపట్టారు. కళాశాల యాజమాన్య సభ్యులు విఎంఎం సాయినాథ్‌రెడ్డి, కె.దుర్గాశ్రీనివాస్, పి.దుర్గాప్రసాద రాజు, డి.వెంకటరావు, డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.టి.చంద్రశేఖర్, డిప్లొమా ప్రిన్సిపాల్, ఎస్.వి.ఎన్.సునీల్ కుమార్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

మురళికి సన్మానం

బూర్జ: మండలంలోని డొంకలపర్త సర్పంచ్ ప్రతినిధి వావిలపల్లి మురళికి వైసిపి అధిష్టానం రాష్ట్ర పంచాయతీరాజ్ జాయింట్ సెక్రటరీగా నియమించింది. ఈ మేరకు మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం తన కార్యాలయంలో మురళికి సోమవారం దుశ్శాలువ కప్పి సన్మానించి అభినందించారు. సీతారాం మాట్లాడుతూ పార్టీ బలోపేతమే లక్ష్యం పనిచేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి బెజ్జిపురపు రామారావు, డిసిఎంఎస్ మాజీ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, చీడివలస సర్పంచ్ బూరి శ్రీరామ్మూర్తి, తొత్తడి సురేష్, అల్లెన మహేష్, ఉప్పినివలస వైస్ సర్పంచ్ కరణం అనిల్, జల్లు జగదీష్, తిర్లంగి రామారవు, సురేష్ పాల్గొన్నారు.


సన్మానిస్తున్న సీతారాం




వెంకటరత్నం మృతదేహం

మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి- లావేరు

మండలంలోని మురపాకకు పొట్నూరు వెంటరత్నం (54) పురుగులు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భర్త శ్రీనివాసరావు మద్యానికి బానిసయ్యాడు. ఈ నెల 14న శ్రీనివాసరావు తండ్రి సంవత్సరీకారిని తప్ప తాగి వచ్చాడు. దీంతో ఆయన భార్యన వెంకటరత్నం మనస్తాపానికి గురైంది. వెంటనే ఇంట్లో ఉన్న గడ్డి మందును తాగి అపస్మారక స్థితికి వెళ్లిపోయింది. వెంటనే కుటుంబ సభ్యులు రిమ్స్‌కు తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం నగరంలో ఓ ప్రైవేట ఆస్పత్రికి తరలించారు. సోమవారం పరిస్థితి విషమించి మృత్యువాత పడింది. కుటుంబ సభ్యులు దహన సంస్కారాలు చేసేందుకు తీసుకెళ్లి ఏర్పాటు చేస్తున్నారు. ఆస్పత్రి యాజమాన్యం పోలీసులకు సమాచారం అందజేయడంతో ఎస్ఐ జి.లక్ష్మణరావు సిబ్బందితో వెళ్లి దహన కార్యక్రమాలను అడ్డుకున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. మృతురాలికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చెరువులో పడి విద్యార్థి మృతి

ఎచ్చెర్ల: మండలంలోని బడివానిపేటకు చెందిన బడి లోకేష్ (16) అనే విద్యార్థి ఆదివారం సాయంత్రం చెరువులో పడి మృతి చెందారు. చెరువు సమీపంలో తోటి విద్యార్థులు ఆటలు ఆడి అనంతరం చెరువులో స్నానానికి దిగాడు. ఈత రాకపోవడంతో చెరువులో మునిగి మృతి చెందారు. వెంటనే గ్రామస్తులకు సమాచారం అందజేశారు. చెరువులో దిగి మృతదేహాన్ని బయటకు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. మృతుడు కుప్పిలి ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. మృతుడికి తండ్రి సుందరయ్య, తల్లి నారాయణమ్మ, తమ్ముు, చెల్లి ఉన్నారు. తండ్రి గుజరాత్‌లోని చేపల వేటకు వలస వెళ్లాడు. ఎస్ఐ వి.సందీప్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.


లోకేష్ (ఫైల్)

వ్యక్తికి గాయాలు

శ్రీకాకుళం సిటీ: పట్టణంలోని అరసవల్లి రోడ్డులో ఆదివారం రాత్రి సంభవించిన రోడ్డు ప్రమాదంలో ముద్దాడ అప్పలరాజు గాయపడ్డాడు. గార నుంచి శ్రీకాకుళం పట్టణం వైపు వస్తున్న ఆయనకు ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొట్టింది. తలకు బలమైన గాయాలు కాగా, శ్రీకాకుళం రిమ్స్‌కు 108లో తరలించారు. ట్రాఫిక్ ఎస్ఐ మొట్ట సుధాకర్‌రావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

ఎరువులు అందించడంలో విఫలం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

జిల్లాలో ఎరువుల కొరత సమస్యను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదనరావు, అన్నాజీరావు, ఈశ్వరి డిమాండ్ చేశారు. ల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యాన ఎన్జిఒ హోమ్ నుంచి జెడ్పి వరకు సోమవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిరసన చేపట్టి మీకోసంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎరువుల కొరత సమస్యగా మారిందన్నారు. తక్షణమే ఎరువులు వాడాలని కూటమి ప్రభుత్వం, నాయకులు, అధికారులు రైతులకు సూచనలు, సలహాలు చేయడం సరికాదన్నారు. ఖరీఫ్‌లో సాగు విస్తీర్ణ మేరకు ప్రధానంగా యూరియా సరఫరా చేయలేకపోయారని చెప్పారు. వ్యవసాయశాఖ మంత్రి ఉన్న జిల్లాలో ఎరువుల కొరత వేధిస్తుందని చెప్పారు. రైతుల హోరంగా వరి దిగుబడి నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. ఎప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించాలని కోరారు.



శస్త్రచికిత్స కోసం వెళ్తున్న రోగులు

నేత్ర వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి- రణస్థలం

స్థానిక సూర్య ఆస్పత్రి వద్ద జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సౌజన్యంతో ఇడదాసుల విద్యా ఆరోగ్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యాన శంకర్ ఫౌండేషన్ నేత్రాస్పత్రి వైద్యులు సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు ఇడదాసుల వెంకట సత్యనారాయణ ప్రారంభించారు. ఈ శిబిరంలో 109 మందికి నేత్రాలను పరీక్షించగా, అందులో 43 మందికి ఆపరేషన్ అవసరమని వైద్యులు నిర్ధారించారు. అనంతరం శంకర్ ఫౌండేషన్ బస్సులో విశాఖపట్నానికి తరలించారు. మిగిలిన వారికి వైద్యులు మందులు అద్దాలు సూచించారు. శిబిరానికి వచ్చిన వారందరికీ భోజన సదుపాయాలు సేవా ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ యశ్వంత్, సేవా ఫౌండేషన్ అధ్యక్షులు ఇడదాసుల తిరుపతిరాజు, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ చంద్రశేఖర్, సేవా ఫౌండేషన్ సభ్యులు బలివాడ శ్రీనివాసరావు, బేతా నర్సింహులు, మీగడ శివ, బడి నవీన్, శంకర్ ఫౌండేషన్ డాక్టర్ నిఖిత, మేనేజర్ అప్పలరాజు పాల్గొన్నారు.

అచ్చెన్న అసమర్థత వల్లే యూరియా కొరత

వైసిపి నియోజకర్గ సమన్వయకర్త తిలక్

ప్రజాశక్తి- టెక్కలి రూరల్



తిలక్

అచ్చెన్నాయుడు వ్యవసాయశాఖ మంత్రిగా ఉండడం ఈ రాష్ట్ర రైతాంగ దౌర్భాగ్యమని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ అచ్చెన్నాయుడు అసమర్థత వల్లే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని అన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ అచ్చెన్నను మందలించడంతో ఆ అవమానాన్ని తట్టుకోలేక మాజీ ఎిఎం జగన్మోహన్‌రెడ్డి పై పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన ఎరువుల్లో 25 శాతం సబ్సిడీ సుమారు రూ.1500 కోట్లు టిడిపి కూటమి ప్రభుత్వం ముందుగానే కొట్టేయడంతో ఎరువుల కొరత ఏర్పడిందని విమర్శించారు.

క్రీడలకు పెద్దపీట

ప్రజాశక్తి- పలాస

కూటమి ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని, క్రీడలతో ఆరోగ్యం, మానసికోల్లాసం కలుగుతుందని జిల్లా ప్రధాన కార్యదర్శి వి.విఠల్‌రావు అన్నారు. మండలంలోని బొడ్డపాడు క్రీడా మైదానంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ డివిజన్ స్థాయి క్రీడాకారుల ఎంపికను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలపై శ్రద్ధ అవసరమన్నారు. విద్యార్థి దశలో క్రీడలను అలవాటుగా అలవరచుకుంటే ఆరోగ్యంతో పాటు ఉల్లాసం కలుగుతుందన్నారు. దీంతో క్రీడల్లో రాణించడంతో పాటు చదువుపై ఏకాగ్రత కలుగుతుందన్నారు. డివిజన్ స్థాయి క్రీడా ఎంపికలకు నందిగాం నుంచి ఇచ్ఛాపురం వరకు సుమారు 500 మంది మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు హాజరయ్యారు. వారికి బొడ్డపాడు క్రీడామైదానంలో సోమవారం కబడ్డీ, పోటీలకు అండర్ 14, 17 విభాగాలలో బాల, బాలికల జట్లకు కబడ్డీకి సంబంధించి ఒక్కో జట్టుకు పది మంది క్రీడాకారులు చొప్పున 40 మంది ఎంపిక చేశారు. చెస్ క్రీడలకు సంబంధించి 20 మందిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు కిక్కిరి ఢిల్లీరావు, సర్పంచ్ తామాడ మధన్, మాజీ సర్పంచ్ తామాడ త్రిలోచనరావు, టిడిపి మండల అధ్యక్షులు కుత్తుమ లక్ష్మణకుమార్, ప్రధానోపాధ్యాయులు వీర్రాజు, పీడీలు తవిటయ్య, పద్మలోచనరావు, రామారావు, చంద్రశేఖర్, గణేష్, రమేష్, మధు, గీత పాల్గొన్నారు.



క్రీడలను ప్రారంభిస్తున్న విఠల్‌రావు



మాట్లాడుతున్న తహశీల్దార్, సిఐ

దుకాణాలు తొలగిస్తాం

పలాస : కాశీబుగ్గ ప్రాంతంలో డ్రైనేజీ వంతెన నిర్మాణానికి సంబంధించిన దుకాణాలను తొలగిస్తున్నామని తహశీల్దార్ బి.కళ్యాణ చక్రవర్తి, కాశీబుగ్గ సిఐ సూర్యనారాయణ తెలిపారు. కాశీబుగ్గ ప్రాంతంలోని దుకాణాలను సోమవారం సాయంత్రం వారు పరిశీలించారు. అనంతరం దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాశీబుగ్గ రైల్వే గేటు నుంచి కాశీబుగ్గ మూడు రోడ్ల కూడలి వరకు ఉన్న దుకాణాలను తొలగిస్తామని తెలిపారు. దుకాణాలు తొలగించే సమయంలో ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా ఇప్పటి వరకు 70 విద్యుత్ కనెక్షన్లు తొలగించామని చెప్పారు. కలెక్టర్ ఆదేశాలు మేరకు ఆర్అండ్‌బి పనులు వేగవంతం చేసేందుకు దుకాణాలు తొలగించి ఆక్రమ స్థలం చదును చేసి సంబంధిత కాంట్రాక్టర్‌కు అప్పగిస్తామన్నారు. దీనికి దుకాణాల యాజమానులు అంతా సహకరించాలని కోరారు. వారితో పాటు విఆర్‌ఒలు భీమారావు, అప్పారావు, విద్యుత్ అధికారులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో ఎస్‌విజె విద్యార్థుల ప్రతిభ

కవిటి: జూనియర్ అథ్లెటిక్స్ జిల్లాస్థాయి పోటీల్లో ఎస్‌విజె విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈ నెల 14న నిర్వహించిన ఈ పోటీల్లో కె.శిరీష 1500 మీటర్లలో 2వ స్థానం, కె.వినీషా హైజంప్‌లో 2వ స్థానం, జి.శివకాళి లాంగ్ జంప్‌లో 2వ స్థానం సాధించారు. ఎస్.తిరుపతి 5000 మీటర్ల రేస్ వాక్‌లో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. ఈ నలుగురు విద్యార్థులు ఏలూరులో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పిఇటి జె.ముకుందరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌విజె మేనేజ్‌మెంట్ బి.వి.వి.ప్రసాదరావు, బి.యూస్నీ, ఎస్‌సివిజె డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ ఎం.భాస్కరరావు, హైస్కూల్ హెడ్‌మాస్టర్ బి.జగ్గారావు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.



ఎంపికైన విద్యార్థులు

పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి- పోలాకి

పశువులకు వాతా నీళ్లవరణ మార్పులు కారణంగా గాలి కుంటు వ్యాధి వ్యాపించే అవకాశం ఉందని, ఈ వ్యాధి సోకితే దాని నివారించేందుకు ఎన్నో ఇబ్బందులు పడాల్సిన వస్తోందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. మండలంలోని కత్తిరివానిపేటలో పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా సోమవారం పశువులకు టీకాలు అందించారు. ప్రభుత్వం వీటిని ఉచితంగానే అందజేస్తుందని ఆయా రైతులు పాడిపశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారులు బి.పద్మప్రియ, అప్పలసూరి, ఓంకార్, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

రణస్థలం: జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా నిర్వహించిన గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం మండలంలోని బంటుపల్లి పంచాయతీలో నిర్వహించారు. ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు పాల్గొని పశువులకు స్వయంగా టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పశువైద్యశాఖ అధికారి వై.పూర్ణిమ, అనూష, రవి పాల్గొన్నారు.



పోలాకి: ఆవును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి

కోటబొమ్మాళి: మండలంలోని నిమ్మాడ, నారాయణవలస తదితర గ్రామాల్లో 231 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశు వైద్యాధికారులు ఎల్.కిరణ్‌కుమార్, ఎం.ప్రజ్ఞచైతన్యలు తెలిపారు. కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ సిబ్బంది కె.అనంతరావు, రాంబాబు, శంకర్, భాస్కరరావు, ఫణి, ప్రసాద్, రామకృష్ణ, శ్రీకర్ పాల్గొన్నారు.

టెక్కలి రూరల్ : మండలంలో హరిపురం, పోలవరం, పిట్టలసరియా, సవర సీతాపురం, రావివలస, పరశురాంపురం గ్రామాల్లో 110 పశువులకు ఉచిత గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశుసంవర్ధక వైద్యులు ఎం.పూర్ణచంద్రరావు తెలిపారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది వరలక్ష్మి, ధనలక్ష్మి, చిన్నమ్మి, తనూజ, నీలవేణి పాల్గొన్నారు.



వజ్రపుకొత్తూరు : ఆర్థికసాయం అందజేస్తున్న సభ్యులు

చేయూతనివ్వాలి

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

ఆపదలో ఉన్న వారికి ప్రతిఒక్కరూ చేయూతనిచ్చి ఆదుకోవాలని యువతరం సేవా సమితి అధ్యక్షుడు చింత మురళి కోరారు. గత కొంత కాలంగా బ్రెయిన్‌లో ట్యూమర్ వల్ల పెరాలసిస్‌తో బాధపడుతున్న మెలియాపుట్టి మండలం జగ్రిభద్ర నివాసి సిగిలిపల్లి చంద్రయ్య ఇంటికి సోమవారం వెళ్లి సంస్థ తరుపున రూ. పది వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల సహాయం కోసం సంస్థ విరాళాలు సేకరించి వారికి అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్‌ఛార్జి గోరకల సునీల్, ఇన్‌ఛార్జీలు అన్యపు లక్ష్మణరావు, గర్తం పుష్పలత గర్తం అజయ్, రవి పంతులు, కోనేటి దుర్గారావు, పుచ్చ లోకేష్, కొంచాడ రవి, జామి రమేష్ పాల్గొన్నారు.

మెలియాపుట్టి : మండలంలోని ముక్తాపురం ఫీల్డ్ అసిస్టెంట్ సవర స్వర్ణకుమారికి తోటి ఫీల్డ్ అసిస్టెంట్లు అండగా నిలిచారు. స్వర్ణకుమారి భర్త రాజు సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఫీల్డ్ అసిస్టెంట్లు రూ.పది వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షుడు తిరుపతిరావు పాల్గొన్నారు.

హెచ్ఐవిపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

హెచ్ఐవి వ్యాధి నియంత్రణలో ప్రతిఒక్కరూ బాధ్యత అవసరమని దిశ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ కె.వి.ఆర్.శైలజ అన్నారు. హెచ్ఐవి-మాదకద్రవ్యాల నియంత్రణపై విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. దీనిలో భాగంగా సోమవారం స్థానిక సిద్ధార్థ పారామెడికల్ కళాశాలలో నిర్వహించిన ఇంటెన్సిఫైడ్ ఐఇసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెచ్ఐవి సోకే మార్గాలు, వ్యాధి స్థితిగతులు వివరించి, సుఖ వ్యాధుల నివారణ, మాదకద్రవ్యాల వినియోగం తగ్గించుకోవడం వంటి సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎఆర్‌జి డేటా మేనేజర్ తారకేశ్వరరావు, పిపిటిసిటి, డిఎస్ఆర్‌సి కౌన్సిలర్లు శైలజ, శ్రీనివాస్, విహాన్ పిఒ రాంప్రసాద్, వైద్యులు కె.చక్రవర్తి పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న శైలజ



సమీక్షిస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

వార్డెన్లతో ఎమ్మెల్యే సమీక్ష

ప్రజాశక్తి- రణస్థలం

ఎచ్చెర్ల నియోజకవర్గంలోని వసతిగృహాలకు సంబంధించిన వార్డెన్లతో ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు తన క్యాంపు కార్యాలయంలో సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో హాస్టళ్లు, స్కూళ్లలో శానిటేషన్ మెరుగుపరచుకోవాలని, మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించాలని అన్నారు. వార్డెన్లు తప్పనిసరిగా హాస్టల్ ఆవరణలోనే నివాసం ఉండాలని ఆదేశించారు. విద్యార్థుల కోసం మరింత మెరుగైన వసతి సౌకర్యాలు, ఆహార నాణ్యత, భద్రత వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతి విద్యార్థికీ చేరుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వార్డెన్ల పర్యవేక్షణలో చదివించడం, హోంవర్కులు చేయించడం చేయాలన్నారు.

పోరాటం ఉధృతం చేస్తాం

ప్రజాశక్తి- కవిటి



మురళీప్రకాష్

పలాసలో యుటిఎఫ్ ఆధ్వర్యాన చేపట్టిన రణభేరి జాతాను పోలీసులు అడ్డుకోవడాన్ని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మురళీప్రకాష్ ఒక ప్రకటనలో ఖండించారు. భవిష్యత్‌లో తమ పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మహిళలు అని కూడా చూడకుండా పోలీసులు వ్యవహరించడం చాలా దారుణమని అన్నారు. గత ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరించే మూల్యం చెల్లించుకుందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా అదే తోవలో పయనిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు, పిఆర్‌సి, బోధనేతర పనుల భారం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.



ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న విద్యార్థిని

రాష్ట్రస్థాయి నృత్య పోటీలో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- ఆమదాలవలస

శ్రీకృష్ణదేవరాయ కళా దర్బార్ ఆధ్వర్యాన టిటిడి సౌజన్యంతో తిరుపతిలో నిర్వహించిన 35వ వార్షిక స్వర్ణోత్సవ నృ కళోత్సవాల్లో పట్టణానికి చెందిన భవిత పాఠశాల చిన్నారులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కూచిపూడి, భరతనాట్యం విభాగాల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో 3వ తరగతి చదువుతున్న తమ్మినేని భూమిక, 7వ తరగతి విద్యార్థిని మెట్ట నేహా 9వ తరగతి విద్యార్థినులు తమ్మినేని సాత్విక డబ్బీరు జస్మిత పలు అవార్డులను కైవసం చేసుకున్నారు. గతంలో ఉత్తరాంధ్ర స్థాయిలోనూ ఈ విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. రాష్ట్రస్థాయిలోనూ రాణించడంతో అవార్డులు అందుకున్నారు. విజేతలను పాఠశాల కరస్పాండెంట్ సువ్వారి మురళీధర్‌రావు డైరెక్టర్ సువ్వారి సునీత, హెచ్ఎం కిల్లి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించి భవిష్యత్‌లో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

నేడు టెక్కలి మండల సమావేశం

టెక్కిలి రూరల్ : స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం మండల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ఫణీంద్రకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిపి సరోజినమ్మ అధ్యక్షతన మండల సమావేశం నిర్వహిస్తామన్నారు. విధిగా సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పూర్తి సమాచారంతో అధికారులు పాల్గొవాలన్నారు.

క్యూలైన్‌లో రైతుల అవస్థలు



బూర్జ : క్యూ లైన్‌లో ఉన్న రైతులు

ప్రజాశక్తి- బూర్జ

మండలంలో రైతులకు యూరియా కష్టాలు తప్పడం లేదు. ఒకవైపు ఎప్పటికప్పుడు గాయా గ్రామాల్లో యూరియా పంపిణీ చేస్తున్నా... రైతులు ఆందోళన చేస్తున్నారు. మండలంలోని తోటవాడ, అప్పలపేట, బూర్జ గ్రామాల్లో యూరియా పంపిణీ అధికారులు చేపట్టారు. బూర్జకు 44 యూరియా బస్తాలు, అప్పలపేటకు 333, తోటవాడకు 112 బస్తాలు వచ్చాయని మండల వ్యవసాయశాఖ అధికారి డి.ఉషారాణి తెలిపారు. ఇందుకోసం ముందుగా రైతులకు కూపన్లను అందజేశారు. రైతు సేవా కేంద్రాల వద్ద పోలీస్, రెవెన్యూ, సచివాల సిబ్బంది పర్యవేక్షణలో రైతులకు యూరియా పంపిణీ చేపట్టారు. అయినా రైతులు క్యూ లైన్ల వద్ద అవస్థలు పడ్డారు.

యూరియా కోసం పడిగాపులు

పర్లాకిమిడి: గజపతి జిల్లా కాశీనగర్ తొమ్మిదో వార్డులోని రైతు సొసైటీ గొడౌన్ వద్ద రైతులు సోమవారం తెల్లవారి నుంచే పడిగాపులు కాచారు. కొద్ది రోజుల 450 బస్తాలు యూరియా వచ్చింది. వచ్చిన వెంటనే అయిపోయింది. ఈ సారి రెండో లోడు పంపిణీ చేస్తున్నారని తెలుసుకున్న రైతులు తరలివచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు చేరుకున్నారు. అనంతరం పోలీసుల సమక్షంలో గుర్తింపు కార్డులు ఉన్న రైతులకు ఒక్కో బస్తా యూరియా పంపిణీ చేశారు.

ఎంఆర్‌పిఎస్ కమిటీల ఏర్పాటు

పలాస : కాశీబుగ్గలో ఎంఆర్‌పిఎస్ జిల్లా ఇన్‌చార్జి టి.శ్రీనివాసరావు ఆద్వర్యాన హరిజన వీధిలో ఎంఆర్‌పిఎస్ కమిటీలను సోమవారం ఎన్నుకున్నారు. మహిళా అధ్యక్షులుగా జి.నీలావతి, కార్యదర్శిగా రేగి ఈశ్వరమ్మ, అధికార ప్రతినిధులుగా మంజు, కామిటి, జానకి, జామిస్వాతి, అండ పల్లవి, జిల్లా సోషల్ మీడియా ఇన్‌ఛార్జిగా చెరుకుపల్లి నేతాజీలను ఎన్నుకున్నారు. సమావేశంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు లొపింటి తేజ, ఉర్నాన అప్పలరాజు, మీల జోగారావు, కోల సింహాచలం, కుల పెద్దలు, చంద్రయ్య, కృష్ణంరాజు, సోద భీమరాజు, రాము, శివ, సుగుణ, ఈశ్వర్, వరశురాం, కోల చిన్న తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి పరామర్శ

ప్రజాశక్తి- పలాస

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 2వ వార్డు కోసంగిపురానికి చెందిన కింతల మురళీమోహన్, లాయర్ తల్లి కింతల కృష్ణవేణమ్మ ఇటీవల ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు సోమవారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు శిష్టు గోపి, మాజీ ఎంపిపి బత్తిని మహేశ్వరరావు, కౌన్సిలర్ సనపల సింహాచలం, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు, నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షులు వాయలపల్లి శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి బి.వల్లభరావు పాల్గొన్నారు.

'కొత్తమ్మతల్లి' హుండీ ఆదాయం లెక్కింపు

కోటబొమ్మాళి: స్థానిక కొత్తమ్మతల్లి ఆలయ ప్రాంగణంలోని 85 రోజులకు గాను హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించారు. ఈ లెక్కింపులో రూ.4,91,802లు ఆదాయం వచ్చిందని కొత్తమ్మతల్లి ఆలయ కార్యనిర్వాహాధికారి వాకచర్ల రాధాకృష్ణ తెలిపారు. రాయవలస ఇఒ జి.గురునాథరావు ఆద్వర్యాన ఈ హుండీలను లెక్కించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోరాడ చిన్నగోవింద్, గ్రామ పెద్దలు కోరాడ పెద్ద గోవింద్, కమిటీ సభ్యులు, ఆలయ, యూనియన్ బ్యాంకు, సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.



ఆదాయాన్ని లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

ఘనంగా హిందీ దివస్

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

మండలంలోని ఈదుపురం, తెకుకుంచి ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం ఘనంగా హిందీ దివాస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రజల శ్వాస హిందీ భాష అంటూ తేలుకుంచి ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు అన్నారు. హిందీ భాష అనర్గంగా వస్తే దేశంలో ఎక్కడైనా జీవించవచ్చునని అన్నారు. ముందుగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించి గ్రామ ప్రజలను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ చైర్మన్ దేవరాజ్, భాషా ప్రచారకులు నిరంజన్ రామారావు, మన్మథ ప్రధాన్, రామస్వామి రాజ్యలక్ష్మి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఈదుపురంలో అధ్యాపకులకు దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం తమ్మయ్య, నీలకంఠం, జాడు నాగేశ్వరరావు, శశిభూషణ్, వెంకటరావు, నేతాజీ, గౌరి, నరేంద్ర, రామకృష్ణ, రాజేష్ పాల్గొన్నారు.

అలాగే మండలంలోని కొలిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో హిందీ ఉపాధ్యాయులు నరేంద్ర నాథ్‌పట్నాయక్‌కి ప్రధానోపాధ్యాయులు ప్రమీలకుమారి, ఉపాధ్యాయులు జ్యోతి, నిలీప్, పాపారావు, శ్రీనివాసరావులు సన్మానించారు. అదేవిధంగా శాంతినికేతన్ విద్యా సంస్థలో చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి, హిందీ ఉపాధ్యాయులు శాంతి మహా పాత్రోని సన్మానించారు. కార్యక్రమంలో కె.సి.పూర్తి, సురేఖ, శంకర్ పాల్గొన్నారు.



సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

అభివృద్ధిని అడ్డుకోవడానికి కుట్ర

టిడిపి నాయకులు జనార్ధనరావు

ప్రజాశక్తి- ఆమదాలవలస

నియోజకవర్గంలో ఏర్పాటు కానున్న వెన్నెలవలస థర్మల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ప్రతిపక్ష పార్టీలు రాజకీయ కుట్రలు పన్నుతున్నాయని ఉత్తరాంధ్ర టిడిపి నేత, విశ్రాంత తహశీల్దార్ పేడాడ జనార్ధనరావు ఆరోపించారు. సరుబుజ్జిలి మండలం వెన్నెలవలస థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంతాన్ని సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనుల పేరుతో జరుగుతున్న ఆందోళనలు, ధర్నాలు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమేనని విమర్శించారు. 32 వేల కోట్లతో నిర్మించబోయే ఈ ప్రాజెక్టును ఆముదాలవలస నుంచి దారిమళ్లించేందుకు కుట్ర జరుగుతోందని అభిప్రాయపడ్డారు. 2013 చట్టం ప్రకారం రైతులకు రెండింతల నష్టపరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, భూములు కోల్పోయిన వారికి ఆర్ఆర్ ప్యాకేజీలు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కూన అప్పలనాయుడు, మున్సిపల్ విశ్రాంత కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్, టిడిపి నేతలు శీపాన వెంకటరావు పాల్గొన్నారు.



ప్రాంతాన్ని పరిశీలించిన జనార్ధనరావు

దరఖాస్తుల ఆహ్వానం

ఇచ్ఛాపురం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒరియా అతిథి అధ్యాపకుని నియామకానికి దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు ఈ నెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 22వ తేదీ 10 గంటలకు నిర్వహించనున్న ఇంటర్వ్యూకు అర్హత ధ్రువపత్రాలతో హాజరుకావాలన్నారు. ఒరియా భాషలో 55 శాతం ఉండాలన్నారు. ఎంఎ, నెట్‌పిహెచ్‌డి అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు.

డి-పట్టాను రద్దు చేయాలని వినతి

ప్రజాశక్తి- ఆమదాలవలస

మండలంలోని చిట్టివలసకు చెందిన శీర పోలమ్మకు మంజూరు చేసిన డీ పట్టాను రద్దు చేయాలని గ్రామానికి చెందిన యువత కోరారు. ఈ మేరకు తహశీల్దార్ రాంబాబును సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ సైలాడ రెవెన్యూలో 296-1లోని 183 సర్వే నంబరులో ఎకరా విస్తీర్ణం కలిగిన డీ పట్టాను అర్హత లేని వ్యక్తికి మంజూరు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇదే విషయమై ఎమ్మెల్యే కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. అలాగే ఆర్‌టిఐ యాక్టు ప్రకారం సంబంధిత వ్యక్తికి ఏ రోస్టర్ రిజర్వేషన్ ప్రాతిపదికన డీ పట్టాను పంపిణీ చేశారో సమాచారం కావాలన్నారు. వినతిపత్రం అందించిన వారిలో బంటుపల్లి కూర్మారావు, గుజ్జల శ్రీనివాసరావు, లబ్బ వెంకటరమణ, కోరాడ రవి, పెద్దిన మధు పాల్గొన్నారు.

ప్రతిభా పోటీలకు ఆహ్వానం

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

నవంబరు 14న బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించే మండల స్థాయి ప్రతిభా పోటీలకు ఆహ్వానం పలుకుతున్నట్లు కంబాల రాయుడుపేట మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు లఖినాన కరుణాకర్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం మాట్లాడుతూ మాతృభూమి అభివృద్ధి సంఘాల సమైక్య సౌజన్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 3,4,5 తరగతుల విద్యార్థులకు ప్రతిభా పోటీలు నిర్వహిస్తారని అన్నారు. ప్రతి పాఠశాల నుంచీ నలుగురు విద్యార్థులు హాజరయ్యే విధంగా ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కోరారు. పోటీలో పాల్గొన దలచిన పాఠశాలలు ఈ నెల 31లోగా నిర్వాహకులకు సమాచారం అందించాలన్నారు. పాఠశాల ప్రతిపాదికిన ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామని తెలిపారు.

నోట్ పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి- పలాస

మండలంలోని బ్రాహ్మణతర్లా పాఠశాల విద్యార్థులకు లయన్స్‌క్లబ్ కార్యవర్గం రూ.పది వేలు విలువ చేసిన నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిలు విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయిన్స్ క్లబ్ అధ్యక్షులు సిందూరి, మాజీ అధ్యక్షులు హెచ్.వై.దొర, సభ్యులు అప్పారావు, ఎన్ఎంసి చైర్మన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రోణంకి శంకరరావు, ఉపాధ్యాయులు బెండి లక్ష్మి, పాపారావు పాల్గొన్నారు.



పుస్తకాలను పంపిణీ చేస్తున్న సభ్యులు



వినతిపత్రం అందజేస్తున్న యువకులు

ప్రభుత్వ భూములపై సమగ్ర సర్వే

సరుబుజ్జిలి : మండలంలోని చిగురువలస పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలని యువకులు కోరారు. సోమవారం తహశీల్దార్ ఎల్.మధుసూదన్‌కు, పోలీసులకు, సచివాలయ సిబ్బందికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిగురువలస, శ్రీరామవలస, లక్ష్మీపురం, వెన్నెలవలస, తాడికొండ రెవెన్యూ గ్రామాల్లోని ప్రభుత్వ భూములు గత ప్రభుత్వ కాలంలో పలువురు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకున్నారని ఆరోపించారు. గ్రామకంఠ భూములు, అటవీ భూములు కూడా నకిలీ డీ పట్టాలు సృష్టించి, రెవెన్యూ అధికారుల అండతో రికార్డులను తారుమారు చేశారని అన్నారు. జిల్లా అధికారులు తక్షణమే స్పందించి కోట్ల రూపాయలు విలువ చేసే భూములను కాపాడాలని యువత కోరారు.



శిక్షణలో పాల్గొన్న సిఆర్‌పిలు

ఘన వ్యర్థాల నిర్వహణపై శిక్షణ

సంతబొమ్మాళి : మండలం కేంద్రంలోని సుప్రీం ఎల్‌టిసిలో సోమవారం కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, టెక్కలి, పాతపట్నం, నందిగాం మండలాల నుంచి 77 మంది కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లకు ఘన వ్యర్థాల నిర్వహణపై సోమవారం శిక్షణ నిర్వహించారు. డిపిఆర్‌సి టీమ్ సభ్యులు ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థ బలోపేతం, తడి, పొడి చెత్త వేరు చేయడం, ప్రతి సిఆర్‌పిలకు వెయ్యి కుటుంబాల్లో అవగాహన కల్పించడం, చెత్త రహిత గ్రామాల సాధనకు పాటు పడాలని సూచించారు. బిన్-బ్యాగ్ విధానం, కమ్యూనికేషన్ స్కిల్స్, మాస్క్, గ్లౌజులు ఉపయోగించడం, ఐఇసి కార్యక్రమాలపై శిక్షణ ఇచ్చారు. మండల పరిషత్ అధికారులు, ఎంపిడిఒ జయంతిప్రసాద్, సర్పంచ్ కె.లక్ష్మి, కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి

ప్రపంచ న్యాయదినోత్సవ ప్రత్యేక అనుబంధం

శ్రీకాకుళం

మంగళవారం 16-9-2025 పేజీలు - 8

Advt. Feature

నేడు ప్రపంచ న్యాయ దినోత్సవం

శాంతి, సుస్థిరతకు... సమ న్యాయం



ప్రజాశక్తి - శ్రీకాకుళం

న్యాయ సంరక్షణకు పిలుపుస్తున్న 'లా డే'ను నేడు నిర్వహించుకుంటున్నాం. అంతర్జాతీయ న్యాయ వ్యవస్థను బలోపేతం చేయడమే దీని లక్ష్యం. ఇది అంతర్జాతీయ నేర విభాగంలో న్యాయాన్ని సైతం ప్రోత్సహిస్తుంది. ప్రస్తుత రోజుల్లో న్యాయ వ్యవస్థ సామాన్యుడికి న్యాయం దక్కేలా పలు చట్టాలను అందుబాటులోకి తెచ్చింది. అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి) పనికి మద్దతు ఇవ్వడానికి, గుర్తించడానికి ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. రోమ్ శాసనాన్ని చారిత్రాత్మకంగా స్వీకరించిన రోజుకు గుర్తుగా అంత ర్జాతీయ న్యాయ దినోత్సవంగా 1998లో నిర్ణయి ంచారు. అయితే శిక్షార్హతకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగించడం, యుద్ధ నేరాలు, మానవత్వానికి వ్యతిరే కంగా జరిగే నేరాలు, మారణ హోమంలో బాధితులకు న్యాయం చేయడం వంటి వాటి ప్రాముఖ్యాన్ని ఈరోజు సూచిస్తుంది. న్యాయంపై ప్రజల్లో అవగాహన కల్పించి ఐక్యంగా న్యాయం కోసం పోరాడేలా చేయడం. అలాగే బాధితుల హక్కులను సాధించడం కోసం ఈ రోజును ఎంచుకున్నారు.

నేరాల నుంచి రక్షణ

ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించేలా ప్రజలను ప్రోత్సహిస్తుంది. అనేక నేరాల నుంచి ప్రజలను రక్షించడంతో పాటు దేశ శాంతి, భద్రత, శ్రేయస్సుకు భంగం కలిగించే వ్యక్తులకు హెచ్చరికగా పనిచేస్తుంది.

అంతర్జాతీయ నేరాలకు న్యాయం జరిగేలా చేయడం, అంతర్జాతీయంగా జరిగే క్రిమినల్ జస్టిస్‌కు మద్దతు ఇచ్చేలా ప్రోత్సహించడం వంటివి ముఖ్య ఉద్దేశాలు. 1998 నుంచి సుమారు 139 దేశాలు కోర్టు ఒప్పందాలపై సంతకాలు చేశాయి. ప్రపంచంలోని ప్రతి ప్రాంతానికి ప్రతినిధి అయిన దాదాపు 80 రాష్ట్రాలు దీన్ని ఆమోదించాయి.

అన్యాయం జరగకూడదన్నదే ఉద్దేశం

సమాజంలో ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదన్నదే న్యాయస్థానం ముఖ్య ఉద్దేశం. అంతర్జాతీయ క్రిమినల్ జస్టిస్ ఏర్పాటుకు గుర్తింపు చర్యగా ప్రతిఏటా ప్రపంచవ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నారు. అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ప్రోత్సహించడానికి ప్రపంచవ్యాప్తంగా వివిధ కార్యకలాపాలు జరుగుతుంటాయి. ఈ రోజు న్యాయ వ్యవస్థపై ప్రజల్లో అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపడతారు.

నిత్యావసర వస్తువుల చట్టం

ప్రజాశక్తి - శ్రీకాకుళం

నిత్యావసర వస్తువుల చట్టం ప్రకారం కొన్ని నిత్యావసర వస్తువులను అందుబాటు ధరల్లో ఉంచేందుకు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంచింది. మరి ఈ చట్టం అమలు ఎలా ఉందో ఒక్క కంది పప్పు విషయంలో పరిగణించితే మనకు అర్థమవుతుంది. కందిపప్పు కిలో ధర రూ.200కి చేరడానికి కారణం ఎవరు. ఈ విధమైన పరిస్థితి కందిపప్పుకి రావడానికి కారణం ఎవరు, కందిపప్పు ధర పరిశీలించినప్పుడు ప్రభుత్వ వైఫల్యం ప్రధాన కారణంగా స్పష్టమవుతోంది. 2009లో ఇలాగే కందిపప్పు ధర ఆకాశాన్నంటినప్పుడు హైకోర్టు న్యాయవాది సురేష్‌కుమార్ హైకోర్టులో ప్రజా ప్రయోజనాల వాజ్యం దాఖలు చేయడం జరిగింది. అప్పుడు ప్రభుత్వం పలు దఫాలుగా కోర్టులో కందిపప్పు ధర నియంత్రణకు తీసుకొనే చర్యలను అఫిడవిట్ రూపంలో దాఖలు చేసింది. ఎప్పుడైనా ఏ వస్తువు ధరైనా పెరిగినప్పుడు ఆ పెరుగుదలకు ప్రభుత్వం చెప్పే మొదటి కారణం డిమాండ్- సప్లయిలో తేడా.

డిమాండ్-సప్లయిలో తేడా

గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం 9.5 శాతం కందిపప్పు తగ్గుదల కనిపించింది. అంత తక్కువ శాతం ఉత్పత్తి తగ్గుదలకే మార్కెట్ అతలా కుతలమైపోయి, 150 శాతం రేటు పెరగడం కచ్చితంగా ప్రభుత్వ వైఫల్యాన్ని సూచిస్తుంది. 2009లో ప్రభుత్వం కోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్ కందిపప్పు ఉత్పత్తి చేసే విస్తీర్ణాన్ని పెంచడానికి ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని రైతులకు సబ్సిడీపై విత్తనాలు సరఫరా చేస్తామని, తద్వారా రైతులను ప్రోత్సహించి, ఉత్పత్తి పెంచడానికి చర్యలు తీసుకొంటామని చెప్పింది. కాని ఎక్కడా ఆచరణలో కనిపించలేదు. ఫలితంగానే మరలా డిమాండ్- సప్లై సూత్రం చెప్తున్నారు. ప్రణాళికా బద్ధంగా నడవాల్సిన ప్రభుత్వం ఎంత డిమాండ్ ఉన్నది దానిని చేరడానికి ఏమి చర్యలు తీసుకోవాలి అని ఆలోచించాలి. అక్రమ నిల్వలు బ్లాక్ మార్కెట్‌లో ధరలు పెరగడానికి ప్రధానమైన కారణం. ఈ విషయంలో ప్రభుత్వం నిశ్చేష్టతను ప్రశ్నిస్తే తాము అక్రమ నిల్వలపై దాడులు చేస్తున్నామని ఇంకా చెప్పాలంటే అక్రమ నిల్వలు వెలికతీతకు రాష్ట్ర స్థాయిలో ఒక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశామని, దాని కోసం ఒక జిఒ 59ని 31.11.2009న సివిల్ సప్లై అధికారులతోనూ, ఇతర ప్రభుత్వ అధికారులతోనూ ఏర్పాటు చేశామని కోర్టుకు చెప్పింది. కాని ఆ ఆ టాస్క్‌ఫోర్స్ పనిచేసిన దాఖలాలు లేవు. గత అనేక నెలలుగా కందిపప్పు అక్రమ నిల్వలు పెరుగుతూ ఉంటే ఈ టాస్క్‌ఫోర్స్ ఏం చేస్తుందో ఎవరికీ తెలియదు. ఒక్క హైదరాబాద్‌లోనే లక్షల టన్నుల కంది నిల్వలు ఉన్నట్లు పత్రికల్లో వచ్చింది. లంచాలు తీసుకొని అక్రమ నిల్వలను పట్టించుకోవడం లేదని, ఒక వేళ పట్టుకున్నప్పటికీ జరిమానా విధించి, తిరిగి వారికే అప్పగిస్తున్నట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. ఏదిఏమైనా అక్రమ నిల్వలు వెలికితీత విషయంలో తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయి.

మార్కెట్లో ప్రభుత్వం జోక్యం

ప్రభుత్వానికి కొన్ని ఏజెన్సీలున్నాయి. ఉదాహరణకు మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం కందిపప్పులను కొని, తన సొంత కౌంటర్ల ద్వారా తక్కువ ధరకు అమ్మవచ్చు. ఈ విధంగానే కాక, రైతు బజార్లలో కౌంటర్లు తెరచి, ప్రజలకు తక్కువ ధరకు అందించడం ద్వారా మార్కెట్లో జోక్యం చేసుకొని, ప్రయివేటు వ్యక్తుల దగ్గర ధర తగ్గించవచ్చు. చౌకడిపోల కోటా పెంచి, ప్రభుత్వం సరఫరా పెంచవచ్చు. గతంలో సీజ్ చేసిన అక్రమ నిల్వలకు సంబంధించిన కందిపప్పును మార్కెట్లోకి విడుదల చేసి, ప్రభుత్వమే తక్కువ ధరకు అమ్మవచ్చు.

కంట్రోల్ ఆర్డర్

నిత్యావసర వస్తువుల చట్టం ప్రకారం ప్రభుత్వాలు కంట్రోల్ ఆర్డర్‌లు జారీ చేయడం ద్వారా ధరలను నియంత్రించవచ్చు. గతంలో ఇలా అనేకసార్లు జరిగింది. అలాంటి ఉత్తర్వులనే జారీ చేయాలని అడిగినప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆర్డర్‌ను జారీ చేయాలంటే కేంద్ర ప్రభుత్వం సమ్మతి అవసరమని, దాని కోసం లేఖ కూడా రాశామని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. దాన్ని కేంద్ర ప్రభుత్వం కుంటి సాకులతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన లేఖలో కొంత స్పష్టత లేదని, కావాలని కొంత కాలం వెళ్లబుచ్చింది. ఈ విధంగా చట్టంలో ఉన్న అధికారాలను కూడా ఉపయోగించుకోని పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేసి, అక్రమదారులకు అండగా నిలిచాయి. గతంలో జరిగిన కేసు ద్వారా ప్రభుత్వానికి ఈ సమస్యకున్న అన్ని పరిష్కారాలు అవగాహన ఉన్నప్పటికీ ఆచరణలో విఫలమై, ప్రజలకు ఇబ్బందులకు గురిచేయడం శోచనీయం. కాబట్టి నిత్యావసర వస్తువులు చట్టం ధర అమలు కావడం లేదనందునే ఇబ్బందులు వస్తున్నాయని మనం గ్రహించవచ్చు.



కాలుష్య చట్టాలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం లీగల్

అవిభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ పరిధిలో 2010-11 లెక్కల ప్రకారం కాలుష్యం బారినపడి సుమారు 2.8 లక్షల మంది ఉబ్బసం (ఆస్తమా) వ్యాధికి గురయ్యారు. 3,700 ప్రీమెచ్యూర్ మరణాలు చోటుచేసుకున్నాయని ఎయిర్ క్వాలిటీ ఆట్మోస్పియర్ అండ్ హెల్త్ సంస్థ తెలిపింది. ఐదేళ్ల క్రితమే లక్షలాది మంది అనారోగ్యానికి గురయ్యారంటే ప్రస్తుతం పెరిగిన పరిశ్రమలు, వాహనాల వల్ల ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశముందని ఆ సంస్థ అభిప్రాయ పడింది. నగరంతోపాటు శివారు ప్రాంతాల్లో ఉన్న కొన్ని రసాయనిక పరిశ్రమలు కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయి. ప్రధానంగా గ్రేటర్ పరిధిలోని కాలనీ వాసులు ఈ కాలుష్యం బారిన పడుతున్నారు.

ముఖ్యంగా పరిశ్రమల నుంచి వచ్చే కార్బన్ మోనాక్సైడ్ కాలుష్యం వల్ల అధిక శాతం మంది ఉబ్బసం బారిన పడుతున్నారు. గర్భిణులు కూడా ఇదే కాలుష్యాన్ని పీలుస్తుండటంతో ప్రీమెచ్యూర్ డెలివరీతో చిన్నారులు మరణిస్తున్నారు. పరిశ్రమల నుంచి రోజూ ఉదయం నాలుగు నుంచి ఏడు గంటల వరకు, మళ్లీ ఎనిమిది నుంచి 12 గంటల వరకు ఈ కాలుష్యాన్ని బయటకు విడుదల చేస్తున్నారు. పొల్యూషన్ బోర్డు విధించిన నియమ నిబంధనల కన్నా రోజుకు 38 రెట్లు అధికంగా కాలుష్యాన్ని విడుదల చేస్తున్నట్లు తెలుస్తోంది.

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే 46,200 పర్ క్యూబిక్ మెట్రిక్ టన్నుల కాలుష్యం నమోదవుతోందని ఎయిర్ క్వాలిటీ ఆట్మోస్పియర్ అండ్ హెల్త్ అధికారులు జిహెచ్‌ఎంసి అధికారులకు నివేదించారు. దీని వల్ల ప్రజల ఊపిరితిత్తులకు నష్టం కలుగుతోందని తెలిపారు. దీనివల్లే ప్రీమెచ్యూర్ మరణాలు అధికమవుతున్నాయని వివరించారు. ప్రతి మూడు నెలలకోసారి 2.5 పిఎం లెవెల్స్ అధిగమించి కాలుష్యం నమోదవుతోందని తెలిపారు. కాలుష్యాన్ని నియంత్రించకుంటే భవిష్యత్తులో లక్షలాది మంది ప్రాణాంతక వ్యాధుల బారిన పడక తప్పదని హెచ్చరించారు. పరిశ్రమలు, వాహన కాలుష్యంతో పాటు నీటి కాలుష్యాన్ని కూడా నివారించాలని సూచించారు. పిసిబి సూచించిన హద్దులకు మించి కాలుష్యాన్ని వెదజల్లుతున్న వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం ఢిల్లీలో కాలుష్యంపై ఆందోళన వ్యక్తం చేసింది. ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా పేర్కొంది. కానీ ఆ పరిస్థితి ఒక్క ఢిల్లీలో మాత్రమే లేదు!. దేశ వ్యాప్తంగా ఇంకా చలా నగరాలు కాలుష్యంతో కునారిల్లుతున్నాయని కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (సిపిసిబి) తాజా గణాంకాలు చెబుతున్నాయి. సాధారణంగా పర్టిక్యులేట్ మాటర్ (పిఎం), పిఎం 10, సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, ఓజోన్; అమ్మోనియా, సీసం... ఈ ఎనిమిది కాలుష్య కారకాలుగాలిలో ఎంత మేరకు ఉన్నాయో లెక్కించడం ద్వారా వాయు నాణ్యతను లెక్కిస్తారు. ఈ ఇండెక్స్‌ను వాయునాణ్యత సూచీ అంటారు.

ఢిల్లీలో ఉంటే గ్యాస్ చాంబర్‌లో ఉన్నట్లే అని సాక్షాత్తూ ఢిల్లీ హైకోర్టు వ్యాఖ్యానించడాన్ని పరిశీలిస్తే మన దేశంలో కాలుష్య చట్టాలు ఏ విధంగా అమలౌతున్నాయో అర్థం చేసుకోవచ్చు. కాలుష్యం నివారణ కోసం వేయబడిన కేసులోనే ఈ వ్యాఖ్యలు హైకోర్టు చేసింది. రోడ్డుపై వెళ్తుంటే ఆటోలు, లారీలలో కొన్నింటిలో వచ్చే పొగలు చూస్తే నిలబడే ట్రాఫిక్ పోలీసులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే దేశంలోనే రంగారెడ్డి జిల్లా తాండూరులో అత్యధిక కాలుష్యం నమోదైనట్టు ఇటీవల వార్తలొచ్చాయి. కాలుష్య రహిత వాతావరణంలో జీవించే హక్కు ప్రతి మనిషి కలిగి ఉన్న సంగతి మనకు తెలిసిందే. ఇటీవల అమెరికా చేసిన పరిశోధన ఫలితంగా మన దేశంలో వాయు కాలుష్యం వల్ల 1.4 మిలియన్ల ప్రజలు ప్రతి సంవత్సరం ముందుగానే చనిపోతునట్టు తేలింది.

లైంగిక వేధింపుల నిరోధక చట్టం

ప్రజాశక్తి - శ్రీకాకుళం

మహిళలు సమానంగా చూడబడటం, గౌరవించ బడటం వారికి రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కు. రాజ్యాంగం 14, 15, 21 అధికరణలు మహిళలను సమానంగా చూడమని వారిపట్ల ఎటువంటి వివక్షత చూపించరాదని చెప్తున్నారు. కాని ఆవరణలో అనేక చోట్ల మహిళలు పనిచేసే ప్రదేశంలో వివక్షతకు గురౌతున్నారు. 2013లో చట్టం వచ్చినప్పటికీ అంతకుముందు 1997లో సుప్రీం కోర్టు తీర్పు విశాఖ వర్సెస్ రాజస్థాన్ చెప్పినప్పటికీ ఈ వేధింపులు ఆగడం లేదు. దీనికి ప్రధాన కారణం చట్టం అమలు పట్ల చిత్తశుద్ధి లేకపోవడం.

● ఈ చట్టం సెక్షన్ 19 ప్రకారం పనిచేసే ప్రదేశంలో సురక్షితమైన వాతావరణాన్ని యజమాని దారుడు కల్పించాలి.

● అలాగే లైంగిక వేధింపులుకు గురిచేస్తే శిక్షించదగిన నేరమని బహిరంగంగా తెలియపరచాలి.

● అవగాహనా సదస్సులు, వర్కుషాపులు నిర్వహించాలి. ఇవి అన్ని నివారణ చర్యలు

● ఒక వేళ వేధింపులు చర్యలు జరిగినట్లయితే తగిన సహాయ సహకారాలు అందించి, నిజాలును చట్టం ప్రకారం తేల్చుడానికి అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయాలి.

● జిల్లా అధికారులు ఈ చట్టం పని తీరును పరిశీలిస్తూ స్థానిక కమిటీలు పంపించిన నివేదికలను మానిటర్ చేస్తూ ఉండాలి.

● అలాగే ఈ చట్టం సెక్షన్ 26 ప్రకారం అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయకపోయిన క్రమశిక్షణ చర్యలు తీసుకోక పోయిన రూ.50 వేలు జరిమానా విదించబడుతుంది. అలాగే ఇతర శిక్షలు కూడా ఉంటాయి.

● కాని ఈ చట్టం వచ్చినప్పటికీ అమలు సరిగా లేనందున 2014 గతంలో జరిగిన నేరాలకంటే రెండింతలు జరిగినట్లు లెక్కలు చెబుతున్నాయి.

● ప్రతి కార్యాలయం అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు చేయాల్సి ఉండగా, 34 శాతం మల్టీ నేషనల్ కంపెనీలు, 47 శాతం భారతీయ కంపెనీలు ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

● 40-71 శాతం కంపెనీలు లైంగిక వేధింపుల ఫలితాన్ని తెలియపరచలేదు. ఎక్కువ శాతం కంపెనీలతో ఈ చట్టం గురించి అవగాహన లేదని చెప్తున్నారు. ప్రతి యజమాని పనిచేసే మహిళలకు రక్షణ కల్పించాల్సిన ఆవశ్యకతను కలిగి ఉన్నాడు.

● 2013లో 249 సంఘటనలు జరగగా 2014లో 526 సంఘటనలు జరిగినట్లు గణాంకాలు చెప్తుండగా లెక్కకు రానివి ఎన్నో ఉన్నట్లు తెలియవస్తోంది. పెరిగిన నేరాల సంఖ్యను చూసినప్పుడు(నేషనల్ కమిషన్) లెక్కల ప్రకారం ఈ చట్టం అమలు ఎలా జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు.

వినియోగదారునికి అనేక హక్కులు ఉంటాయి

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

వినియోగదారునికి అనేక హక్కులు ఉంటాయి. వినియోగదారుల రక్షణ చట్టంపై ప్రతిఒక్కరికీ అవగాహన అవసరం. మార్కెట్‌లో వస్తు సేవల్లో మోసపోవటం, నష్టపోవడంపై ఈ చట్టం రక్షణగా నిలుస్తుంది. దేశంలో 1986లో ఈ చట్టం అమలులోకి వచ్చింది. వినియోగదారులు వివాధాలు పరిష్కారానికి మండళ్లు ఏర్పాటు చేసింది. 2019లో ఈ చట్టాల సవరణలు చేసి ఇంకా మెరుగైన రక్షణ చట్టం తీసుకొచ్చారు. హక్కులు కాపాడేందుకు కేంద్ర వినియెగదారుల రక్షణ ప్రాతికార సంస్థ రక్షణ యంత్రాంగం ఏర్పాటు చేసింది. వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పిస్తుంది. వినియోదారుల సమస్యల పరిష్కారానికి ఈ యంత్రాంగం పనిచేస్తుంది. భద్ర హక్కు, సమాచారం పొందే హక్కు, వస్తు సేవల ఎంపిక చేసుకునే హక్కు వంటివి కల్పిస్తుంది. పరిష్కారం పొందే హక్కు కీలకమైంది. మండల స్థాయాలో కమిటీలు నియమించి ప్రచారం నిర్వహిస్తున్నారు.

- గంజి ఆర్ ఎజ్రా
కన్స్యూమర్ ప్రొటెక్షన్ రైట్స్,
ప్రెసిడెంట్,
ఆశ్రా నేషనల్ జనరల్ సెక్రటరీ,
జిఐసిఒ మాజీ కో-ఆప్షన్ సభ్యులు,
నగర కార్పొరేషన్



వెట్టిచాకిరీ నిర్మూలన చట్టం 1976

ప్రజాశక్తి - శ్రీకాకుళం

అనేక అంతర్జాతీయ ఒప్పందాలు, రాజ్యాంగం వెట్టిచాకిరి నిర్మూలించిన సంగతి మనకు తెలిసిందే. ఒక రుణం తిరిగి చెల్లించడం కోసం ఆ వ్యక్తి శ్రమ డిమాండ్ చేయబడితే, అప్పు చెల్లించడం కోసం చాకిరి చేస్తుంటే, దాన్ని వెట్టిచాకిరి అని చెప్పవచ్చు. ఈ చట్టం 1976లో వచ్చినప్పటికి ఇప్పటివరకూ రూ.1.4 కోట్ల మంది భారతదేశంలో వెట్టిచాకిరి చేస్తున్నట్లు గణాంకాలు చెప్తున్నాయి. 2014లో ఆస్ట్రేలియాకి సంబంధించిన సంస్థ తెలిపిన గ్లోబల్ శ్లావర్(భానిసత్వం) సూచిక ప్రకారం భారతదేశంలో కూడా హెచ్చు సంఖ్యలో వెట్టిచాకిరి చేస్తున్నారని తెలిపింది. ఇప్పటికీ అధికారిక సమాచారం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు మార్చి 2015 నాటికి కేవలం 2.80 లక్షల వెట్టి చాకిరి కార్మికులకు విముక్తి కల్పించింది.

స.హ చట్టం.. సామాన్యునికి చుట్టం

• దరఖాస్తుతో వెలుగులోకి సమాచారం • అక్రమాలెన్నో బట్టబయలు • అడ్డుకుంటున్న కొందరు అధికారులు! • సక్రమంగా వినియోగిస్తేనే మేలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

పాలనలో పారదర్శకత, అధికారుల్లో జవాబుదారీతనం కోసం సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చింది.. ఒక్క దరఖాస్తుతో సమాచారం వెలుగులోకి వచ్చే అవకాశం కలిగింది.. దీని ద్వారా అనేకమంది బడాబాబుల అక్రమం, అన్యాయం బట్టబయలైంది.. అదే సమయంలో కొంతమంది దీన్ని దుర్వినియోగం చేశారన్న ఆరోపణ కూడా తలకెత్తుకుంది.. ఏదేమైనా దీనిపై మరింత అవగాహన కలిగించి, సక్రమంగా అమలుచేస్తే సామాన్యుల చేతిలో వజ్రాయుధం కానుంది..

ప్రభుత్వ పథకాల అమలు, పనుల పురోగతి తదితరాలను సామాన్యుడు కూడా తెలుసుకోవాలనే విషయం చాలామందికి తెలియదు. రహస్యాలు, దాపరికం లేని సమాచారాన్ని ప్రజలకు అందాలని అనేకమంది సమాచార హక్కు చట్టం కోసం దశాబ్దాలుగా పోరాటం సాగించారు. ఎట్టకేలకు 2005 మే 11న ఈ చట్టాన్ని లోక్‌సభ ఆమోదించింది. అక్టోబర్ 12వ తేదీ నుంచి అన్ని రాష్ట్రాల్లో అమలులోకి వచ్చింది. ఇదే ఇప్పుడు సామాన్యుల చేతిలో అస్త్రంగా పని చేస్తోంది. గతంలో ఈ సమాచారం కోసం, తమ పనులు పూర్తవడం కోసం నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగే వారు. ఇప్పుడు అవగాహన ఉన్నవారు ఈ చట్టాన్ని వినియోగించుకోవడం మొదలెట్టడంతో కొంత కదలిక వస్తోంది.

ఈ రూపాల్లో సమాచారం పొందొచ్చు

సమాచార హక్కు చట్టం-2005 కింద ఏ అధికార యంత్రాంగం నియంత్రణ కింద ఉన్న వివరాలనైనా ప్రజలు పొందే హక్కు ఉంటుంది.
- పనులు, పత్రాలు, రికార్డులను తనిఖీ చేసే హక్కు.
- రికార్డుల్లో ఉన్న సమాచారాన్ని రాసుకోవడం, వాటి నకలు, సర్టిఫికెట్ కాపీలు తీసుకోవడం.
- సమాచార సంపత్తి సర్టిఫైడ్ శాంపిల్ తీసుకోవడం.
- కావాల్సిన సమాచారాన్ని డిస్కులు, ఫ్లాపీలు, టేపులు, వీడియో క్యాసెట్ల రూపంలో గాని, కంప్యూటర్‌లో గాని, మరో విధమైన పరికరంలో గాని నిక్షిప్తమై ఉంటే ప్రింటౌట్‌ల ద్వారా పొందే హక్కు దరఖాస్తుదారునికి ఉంది.

ప్రభుత్వ శాఖల్లో అమలు చేయాల్సిన 17 అంశాలు

- అధికార యంత్రాంగం వివరాలు, విధులు
- అధికారులు, ఉద్యోగులకు ఉన్న అధికారాలు, విధులు
- పర్యవేక్షణ, జవాబుదారీతనానికి మార్గాలు, నిర్ణయ ప్రక్రియ అనుసరించే విధానాలు.
- కార్యనిర్వహణలో పాటించే సూత్రాలు.
- ఉద్యోగుల నియమ నిబంధనలు, ఆదేశాలు, రికార్డులు.
- అధికారి నియంత్రణలో ఉన్న పత్రాల రకాల ప్రకటన.
- విధాన రూపకల్పన, అమలుకు పౌరులతో సంప్రదింపులు జరిపేందుకు, ప్రాతినిధ్యం స్వీకరించేందుకు ఉన్న పద్ధతులు.
- సలహా కమిటీలు, బోర్డుల వివరాలు.
- ఆ కమిటీల అధికారులు, ఉద్యోగుల సమాచారం.
- ఉద్యోగులు పొందే నెలవారీ వేతనం, నిబంధన ప్రకారం ఉన్న పరిహారపు చెల్లింపు వ్యవస్థ వివరాలు.
- ఆయా ఏజెన్సీలకు కేటాయించిన నిధుల వివరాలు.
- సబ్సిడీ పథకాల అమలు, నిధులు, వాటి లబ్ధిదారుల వివరాలు.
- సబ్సిడీ పథకాల రాయితీలు, పర్మిట్లు, అనుమతి పొందుతున్న వారి వివరాలు.
- ఎలక్ట్రానిక్ పరికరాల రూపంలో నమోదు చేసిన సమాచార వివరాలు.
- గ్రంథాలయం, రీడింగ్ రూంల వివరాలు, పని వేళలు.
- పౌర సమాచార అధికారుల పేర్లు, హోదాలు, వివరాలు.
- ఏటా తాజా సమాచారంతో సరి చేసి ప్రకటించడం.



ఈ సమాచారం అడగొచ్చు

- ప్రభుత్వ శాఖల వివరాలు, అమలవుతున్న పథకాలు, అధికారుల విధులు.
- పథకాల అమలు అధికారులు, తయారు చేసిన ప్రణాళికలు, ప్రతిపాదిత వ్యయం, ఇప్పటి వరకు చేసిన చెల్లింపులు సబ్సిడీ పథకాల తీరుతెన్నులు, వచ్చిన, ఖర్చయిన నిధులు, లబ్ధిదారుల వివరాలు.
- ప్రభుత్వం అమలు చేస్తున్న రాయితీలు, పర్మిట్లు, అనుమతుల వివరాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డులు, పత్రాలు, చెల్లించిన పన్నులు, సేకరించిన నిధులు, వాటి ఖర్చు.
- ప్రభుత్వం నుంచి జారీ అయిన మెమోలు, సర్క్యులర్లు, ఉత్తర్వులు, తయారుచేసిన నివేదికలు, లాగ్‌బుక్స్, నిబంధనలకు లోబడి ఏ ఇతర సమాచారమైనా చదువు, నివాసం, ఆర్థిక స్థితి, వయస్సుతో, లింగ బేధాలు లేకుండా ఎవరైనా ఈ చట్టం కింద వివరాలు ఇవ్వాలని దరఖాస్తు చేసుకోవచ్చు కింద వివరాలు ఇవ్వాలని దరఖాస్తు చేసుకోవచ్చు. సమాచారం ఎందుకు కావాలో కారణాలు తెలపాల్సిన అవసరం లేదు. సమాచారం సేకరించిన తర్వాత అఫిడవిట్‌కు కబురు చేసేందుకు చిరునామా. ఫోన్‌నంబర్ ఇస్తే సరిపోతుంది. జిల్లా నుంచి పంచాయతీ కార్యాలయం వరకు ప్రతిచోటా పిఐఒ ఉంటాడు. ఆ శాఖకు మరో అప్పిలేట్ అధికారి ఉంటాడు. జిల్లా స్థాయిలో నోడల్ అధికారి ఉంటారు.
- కోరిన సమాచారం 30రోజుల్లోగా ఇవ్వని పక్షంలో దరఖాస్తుదారు అప్పిలేట్ నోడల్ అధికారికి ఫిర్యాదు చేయవచ్చు.
- కేసు నమోదైన తర్వాత రాష్ట్ర సమాచార కమిషనర్ ఆ అధికారులపై చర్యలు తీసుకుంటారు. గడువులోగా సమాచారం ఇవ్వకపోతే దరఖాస్తుదారునికి రోజుకు రూ.250 నుంచి 25వేల వరకు పరిహారం చెల్లించాల్సి ఉంటుంది.



స.హ చట్టం కింద దరఖాస్తు ఇలా..

1. దరఖాస్తు : ఏ ప్రభుత్వ కార్యాలయంలో సమాచారం కావాలో దాని ప్రజా సమాచార అధికారికి సహ చట్టం-2005, సెక్షన్-6(1) కింద సమాచారం కోసం, సెక్షన్-2(జె) (2) ప్రకారం సర్టిఫైడ్ కాపీలు, సెక్షన్-7(1) కింద 30 రోజుల్లోగా సమాచారం ఇవ్వాలని దరఖాస్తు చేయాలి. కావాల్సిన సమాచారాన్ని సూటిగా, స్పష్టంగా రాయాలి. ఆ కార్యాలయం ప్రజా సమాచార అధికారి చిరునామాకు రూ.10 కోర్టు ఫీజు స్టాంప్ అతికించి దరఖాస్తు చేయాలి.

2. తొలి అప్పీల్ : అడిగిన సమాచారాన్ని 30 రోజుల్లోగా ఇవ్వకపోతే తొలి అప్పీల్‌గా అప్పిలేట్ (పైఅధికారి)కి సెక్షన్-19(1) కింద దరఖాస్తు చేయాలి. ఆ అధికారి 30 రోజుల్లోగా కావాల్సిన సమాచారం తెప్పించి ఇవ్వాలి.

3. కమిషన్‌లో కేసు : అప్పీల్ అధికారి సైతం 30 రోజులు గడిచినా సమాధానం ఇవ్వకపోతే స.హ. చట్టం-2005 సెక్షన్-19(3) ప్రకారం ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషన్‌లో ఫిర్యాదు చేయొచ్చు. ఆ అధికారులను విచారించి కమిషన్ మనకు కావాల్సిన సమాచారం ఇప్పించడం, అవసరమైతే నిర్లక్ష్యపు అధికారికి అపరాధ రుసుం విధించే అవకాశం ఉంది.

సమాచార హక్కు చట్టం సెక్షన్లు

- సెక్షన్-6(1) సమాచార హక్కు.
- సెక్షన్-4(1) ప్రకారం నెలవారీ జీతాలు ప్రజలకు తెలపాల్సిందే.
- సెక్షన్ -6(3) సమాచారం మరో కార్యాలయం వద్ద ఉన్నప్పుడు, వేరొక విభాగానికి సంబంధించినదైనప్పుడు అక్కడికి పంపాల్సిన బాధ్యత ఆ అధికారులదే.
- సెక్షన్-7(1)ప్రకారం 30రోజుల లోపు సమాచారం ఇవ్వాల్సిందే. వ్యక్తి జీవితానికి, స్వేచ్ఛ తదితర విషయాల్లో ఐతే 48 గంటల్లోపే ఇవ్వాలి.
- సెక్షన్-19(8) ప్రకారం దరఖాస్తుదారునికి నష్టపరిహారం వస్తుంది.
- సెక్షన్-6(2)ప్రకారం సమాచారం అడిగే హక్కు పౌరునికి ఉది. 'అది మీకు ఎందుకు' అనే హక్కు అధికారులకు లేదు.
- సెక్షన్-21(1)ప్రకారం దరఖాస్తును స్వీకరించేందుకు తిరస్కరించినా, తప్పుడు, తప్పుదోవ పట్టించే సమాచారం ఇచ్చినా ఆ అధికారికి రూ.25వేల జరిమానా విధిస్తారు.
- సెక్షన్-2 ప్రకారం దరఖాస్తుదారు ప్రభుత్వ రికార్డులు తనిఖీ చేయొచ్చు.
- సెక్షన్-7(6)ప్రకారం 30రోజులు దాటాక వచ్చే సమాచారం పూర్తిగా ఉచితం.
- సెక్షన్ -8 (3)ప్రకారం గతంలో ఎప్పటి సమాచారమైనా కోరవచ్చు.
- సెక్షన్-(4)ప్రకారం మాతృభాషలో సమాచారం ఇవ్వాల్సిందే.
- సెక్షన్-2 ప్రకారం ప్రతి పేజీని అధికారుల సంతకంతో ధృవీకరించి, ముద్ర వేయాలి.
- సెక్షన్-18(3)ప్రకారం అధికారులే కమిషన్ ఎదుట స్వయంగా (తప్పక)హాజరు కావాలి.

బ్రెజిల్ నమూనా మేలు



బ్రెజిల్‌లో మాదిరిగా ఇక్కడ కూడా అమలు చేయాలి. ఆ దేశంలో ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోనూ ప్రత్యేక సమాచార అధికారి ఉంటారు. పౌరుడు అడిగిన సమాచారం తక్షణమే అందజేస్తారు. ఇక్కడ ఆ స్థాయిలో సహకారం ఉండడం లేదు. ఈ చట్టం సమర్థవంతంగా అమలైతే పారదర్శకత, ప్రభుత్వ సేవలు ప్రజలు సక్రమంగా అందుతాయి. ఆ దిశగా చర్యలు తీసుకోవాలి. చట్టం దుర్వినియోగం కారాదు.

- డి.రమణారావు, న్యాయవాది

ఈ సమాచారం తిరస్కరించొచ్చు

- దేశ భద్రత, వ్యూహాత్మక, వైజ్ఞానిక, ఆర్థిక ప్రయోజనాలు, విదేశాలతో సంబంధాలు, దేశ సార్వభౌమత్వం, సమగ్రతలపై ప్రతికూల ప్రభావం చూపే సమాచారం.
- న్యాయస్థానాల్లో విచారణకు రానున్న, విచారణలో ఉన్న విషయాలు.
- దర్యాప్తు ప్రక్రియ, నేరస్తులను పట్టుకునేందుకు, ప్రాసిక్యూట్ చేసేందుకు అవరోధాలు కలిగించే సమాచారం
పార్లమెంటు, రాష్ట్ర శాసనసభల హక్కుల ఉల్లంఘన వివరాలు.
- వీటితోపాటు వాణిజ్యపరమైన గోప్యత, వ్యాపార రహస్యాలు, మేథో సంపత్తికి సమాచారం. విశాల ప్రయోజనాల దృష్ట్యా ఇవ్వొచ్చు, ఇవ్వకపోవచ్చు.





ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవ శ్రీ న్యాయమూర్తులకు, సహన్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అందరికి ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
పీస చంద్రశేఖర్
న్యాయవాది, శ్రీకాకుళం
సెల్ : 8106697293


ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవ శ్రీ న్యాయమూర్తులకు, సహన్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అందరికీ ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
పైడి లక్ష్మీపతి
AILU జిల్లా నాయకులు
న్యాయవాది, శ్రీకాకుళం,
సెల్ : 9347368332
రెడ్డి విజయ్‌కుమార్
సీనియర్ న్యాయవాది,
రాజాం, శ్రీకాకుళం,
సెల్ : 9440348431


ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవ శ్రీ న్యాయమూర్తులకు, సహన్యాయ వాదులకు, న్యాయాధికారులకు, ప్లీడర్ గుమస్తాలకు, కోర్టు సిబ్బందికి, కక్షిదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
రెవ. డా॥ గంజి ఆర్ ఎజ్రా
MJMC, MBA., LLM., M.Div, DD
న్యాయవాది
ప్రెసిడెంట్, ఆశ్రా (కన్స్యూమర్ ప్రొటెక్షన్ రైట్స్)
నేషనల్ జనరల్ సెక్రటరీ, GICO
మాజీ కో- ఆప్షన్ సభ్యులు,
శ్రీకాకుళం, సెల్ : 7702738111


ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవ శ్రీ న్యాయమూర్తులకు, సహన్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అందరికి ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
సంపతిరావు దివాకర్
న్యాయవాది, టెక్కలి.
అంపోలు వైకుంఠరావు
B.Com., BL,
న్యాయవాది, టెక్కలి.


ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవ శ్రీ న్యాయమూర్తులకు, సహన్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అందరికి ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
మడ్డు సర్వేశ్వరరావు
అడ్వకేట్,
టౌన్ హాల్ వీధి, సోంపేట
దువ్వ జగన్నాయకులు
అలియాస్ బాబురావు,
అడ్వకేట్, సోంపేట


ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవ శ్రీ న్యాయమూర్తులకు, సహన్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అందరికీ ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
కంచరాన నాగభూషణరావు
న్యాయవాది, శ్రీకాకుళం,
సెల్ : 9440149767


ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవ శ్రీ న్యాయమూర్తులకు, సహన్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అందరికీ ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
కొత్తకోట శ్రీనివాసరావు
న్యాయవాది
దూసిపేట, శ్రీకాకుళం
సెల్ : 9866524701


ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవ శ్రీ న్యాయమూర్తులకు, సహన్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అందరికి ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
పైడి సూర్యనారాయణ
న్యాయవాది, శ్రీకాకుళం,
సెల్ : 9010863980


ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవ శ్రీ న్యాయమూర్తులకు, సహన్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అందరికీ ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
బరాటం నాగేశ్వరరావు
న్యాయవాది,
చిన్నబరాటం వీధి, శ్రీకాకుళం,
సెల్ : 9391380645


ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవ శ్రీ న్యాయమూర్తులకు, సహన్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అందరికీ ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
డి.టి. మణిచందన్
న్యాయవాది,
శ్రీకాకుళం,
సెల్ : 8919146438.



ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవ శ్రీ న్యాయమూర్తులకు, సహన్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అందరికీ ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
G. BHAGYA LAKSHMI
M. COM., M. L.,
ASSISTANT GOVERNMENT PLEADER,
SRIKAKULAM, CELL: 9441468006


ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవ శ్రీ న్యాయమూర్తులకు, సహన్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అందరికీ ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
ఇంజరాపు ధనుంజయరావు
Advocate
క్రిష్ణానగర్, Near DCCB Colony,
శ్రీకాకుళం, సెల్ : 9247559056


ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవ శ్రీ న్యాయమూర్తులకు, సహన్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, ప్రపంచ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
దుప్పల చలపతిరావు
సీనియర్ న్యాయవాది,
గీతామందిర్ వీధి, సోంపేట.
ఎన్.వి. శేషగిరిరావు
న్యాయవాది, శ్రీకాకుళం,
సెల్ : 9440069414


ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవ శ్రీ న్యాయమూర్తులకు, సహన్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అందరికీ ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
చింతాడ సత్యనారాయణ
BA., BL Ex
పబ్లిక్ ప్రాసిక్యూటర్, అడ్వకేట్
బార్ అసోసియేషన్, శ్రీకాకుళం,
సెల్ : 9848098139


ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవ శ్రీ న్యాయమూర్తులకు, సహన్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అందరికీ ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
కొమ్ము రమణమూర్తి
న్యాయవాది,
శ్రీకాకుళం,
సెల్ : 9441180393.


ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవ శ్రీ న్యాయమూర్తులకు, సహన్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అందరికీ ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
ఉప్పాడ నీలమ్
ఎం.ఎ., ఎం.కాం., బి.ఎల్.
న్యాయవాది
డి.బి.ఎ., శ్రీకాకుళం.

వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి



అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా న్యాయవాద మిత్రులందరికీ నా శుభాకాంక్షలు. న్యాయవాదుల మిత్రులందరూ వారి వారి వృత్తుల్లో నిబద్ధతతో నీతి, న్యాయాలతో పనిచేస్తూ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి. మన స్వాతంత్ర్య పోరాట కాలంలో మహాత్మాగాంధీ నుంచి బి.ఆర్ అంబేద్కర్ వరకూ న్యాయవాద వృత్తిలోనే కొనసాగుతూ స్వాతంత్ర్యం, భారత రాజ్యం కోసం పోరాడిన వారే. అందువల్ల మనమూ ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సమన్యాయం కోసం పనిచేయాలి. 'ఇన్‌జస్టీస్ ఎనీవేర్ ఇజ్ ఎ త్రెట్ టు జస్టీస్ ఎవర్ వేర్' అని మార్టిన్ రూథర్ కింగ్ చెప్పిన మాటలను గుర్తించుకుని న్యాయ వ్యవస్థ నవ సారథులుగా ముందుకు సాగాలని కోరుతున్నాను.

- ఎం.అప్పారావు,
ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు, హిరమండలం

హామీలు అమలు చేయాలి



న్యాయవాదులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలి. జూనియర్ న్యాయవాదులకు కేరళ, మహారాష్ట్ర ప్రభుత్వాలు వేతనాలు ఇస్తున్నాయి. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేయాలి. ముఖ్యంగా న్యాయవాదులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలి. వెల్ఫేర్ ఫండ్ కూడా అమలు చేయాలి. వీటికోసం జిల్లా తరుపున రాష్ట్ర బార్ కౌన్సిల్ పోరాటం చేస్తుంది. న్యాయవాదులకు ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కారమయ్యేందుకు కృషి చేస్తాను.

- జి.వాసుదేవరావు,
రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు, శ్రీకాకుళం

న్యాయవాదుల పాత్ర కీలకం



న్యాయ వ్యవస్థను రెగ్యులేట్ చేయడంలో న్యాయవాదులు ప్రముఖ పాత్ర వహిస్తున్నారు. స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మాగాంధీ, బి.ఆర్ అంబేద్కర్ వంటి ఎందరో మహనీయులున్నారు. న్యాయవాదులు ఐక్యతతో చట్టాల అమలుకు మరింత కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమాజంలో హెచ్చుతగ్గులు గానీ, అసాంఘిక శక్తులు గానీ, హింస గానీ పెచ్చుమీరినప్పుడు కోర్టు తీర్పుల్లో న్యాయవాదుల పాత్ర కీలకం. ఇకపై కూడా న్యాయవ్యవస్థను కాపాడాల్సిన బాధ్యత న్యాయవాదులపై ఉంది.

- తంగి శివప్రసాదరావు
బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు





ర్యాగింగ్‌పై అవగాహన ఆవశ్యం

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ఇటీవలి కాలంలో కొత్తగా కళాశాలల్లో ప్రవేశం పొందిన జూనియర్ విద్యార్థులను సీనియర్ విద్యార్థులు భౌతిక, మానసిక వేధింపులకు, ఆకతాయి చర్యలకు గురిచేయడంతో బాధిత జూనియర్ విద్యార్థులు మధ్యలో చదువు మానేయడం, మరికొన్ని సందర్భాల్లో ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. కొన్ని దుస్సంఘటనలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు, ర్యాగింగ్ విష సంస్కృతిని కఠినంగా అణచివేయాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తూ విశ్వజాగతి మిషన్ కేసులో కొన్ని ముఖ్యమైన సూచనలను చేసింది. ఈ సూచనల ప్రకారం అన్ని కళాశాలలు, వత్తి విద్యాసంస్థలు తమ తమ కళాశాలల ఆవరణలో ప్రకటన బోర్డులను ఏర్పాటు చేయడం, తమ కళాశాలలో చేరబోయే విద్యార్థులకు అందజేసే ప్రాస్పెక్టస్‌లో ర్యాగింగ్ పూర్తిగా నిషేధించబడిందని, ర్యాగింగ్‌కు పాల్పడే విద్యార్థులను కళాశాల నుంచి సస్పెన్షన్, విద్యా సంవత్సరం పూర్తి కాకుండానే పంపివేయడం, జరిమానా, బహిరంగ క్షమాపణ చెప్పడం వంటి కఠినమైన శిక్షలు విధించబడతాయని స్పష్టం చేయాలి. విద్యార్థి ఉపకార వేతనాలు, ఇతర సంక్షేమ సౌకర్యాల నిలిపివేత, కళాశాల ఉత్సవాల్లో పాల్గొనకుండా నిషేధం, పరీక్షా ఫలితాల నిలుపుదల, వసతి గహం నుంచి గెంటివేత వంటి కఠిన చర్యలు కూడా తీసుకోబడతాయి. కొత్తగా చేరబోయే విద్యార్థులు వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకుడు నుంచి తాము ర్యాగింగ్ నేరానికి పాల్పడబోమని హామీ పత్రం కళాశాల అధికార వర్గాలు పొందుతాయి. ఇదే రకమైన హామీని సీనియర్ విద్యార్థుల నుండి, వారి తల్లిదండ్రులు, సంరక్షకుల నుంచీ పొందవచ్చు.

సుప్రీంకోర్టు సూచనల ప్రకారం ఏ విద్యార్థి అయినా ర్యాగింగ్ బారిన పడినపుడు అవసరమైన సహాయం కోసం ఎవరిని సంప్రదించాలో కూడా కళాశాల యాజమాన్యం కరపత్రాలు, ఇతర విధానాల ద్వారా విద్యారులకు తెలియజేయాలి. ఇలా సహాయం చేసే అధికారి యొక్క చిరునామా, టెలిఫోన్ నంబర్లు విద్యార్థులకు తెలియజేయాలి. కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్, ఇతర అధ్యాపకులు తరచూ కొత్తగా చేరిన విద్యార్థులతో సంప్రదిస్తూ వారిలో ర్యాగింగ్ మహమ్మారిని వ్యతిరేకించే విధంగా ఆత్మవిశ్వాసం, ధైర్యం పెంపొందించాలి. ఈ తీర్పు ప్రకారం ఏ కళాశాలలోనైనా ర్యాగింగ్ జరిగినట్లయితే యాజమాన్యం, ప్రిన్సిపల్ బాధ్యత వహించాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం ర్యాగింగ్‌ను అరికట్టేందుకు జాతీయస్థాయిలో ఒక కమిటీ ఏర్పాటైంది.

ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1997లో ఆంధ్రప్రదేశ్ ర్యాగింగ్ నిషేధ చట్టాన్ని ప్రవేశపెట్టింది. ఈ చట్టం గురించి ఇందులో పొందుపరచిన విధివిధానాల గురించి, సీనియర్, జూనియర్ విద్యార్థులే కాక వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు, కళాశాల యాజమాన్యం తప్పనిసరిగా తెలుసుకోవాలి. ఏ చర్య ద్వారానైనా ఒక విద్యార్థికి అవమానం లేదా భయం కలగడం, అవహేళనలకు గురైనందు వల్ల గౌరవభంగం వంటి మానసిక, దైహిక గాయాలు కలగజేయటం, ర్యాగింగ్ అనే నేరంగా ఈ చట్టం పేర్కొన్నది. 8వ చట్టంలోని అంశాలు వర్తించే విద్యాసంస్థలు, అనాథ శరణాలయం, విద్యార్థి వసతిగహం, ట్యుటోరియల్ కాలేజీ వంటి విభాగాలన్నీ ఇదే కోవలోకి వస్తాయి. ఇలాంటి సంస్థల్లో మాత్రమే కాక ఈ సంస్థల వెలుపల కూడా అనగా రోడ్డు, బస్సులు ఆగే ప్రాంతం, రైల్వేస్టేషన్లు, విమానాశ్రయాలు, వైద్యశాల వంటి ప్రదేశాలన్నింటిలోనూ ర్యాగింగ్ నేరం.

53వ చట్టంలోని సెక్షన్ 4 ప్రకారం ర్యాగింగ్ చేయాలనే ఉద్దేశంతో గానీ లేదా ర్యాగింగ్ జరుగుతుందని తెలిసీ ర్యాగింగ్ చేయడానికి సహకరించినప్పుడు, ర్యాగింగ్ చేయడానికి ఇతరులను రెచ్చగొట్టడం వంటి చర్యలన్నీ శిక్షించబడతాయి. ఒక విద్యార్థికి ర్యాగింగ్ ద్వారా అవమానం చేసి అతన్ని బాధించడం జరిగితే ఆరు నెలల వరకు జైలు శిక్ష, రూ.వెయ్యి వరకు జరిమానా విధింపబడుతుంది. బలవంతం, దాడి చేయడం వల్ల నిందితుడు బాధిత విద్యార్థిపై దాడి చేస్తే, ఏడాది వరకు జైలు శిక్ష, రూ.రెండు వేల వరకు జరిమానా విధించవచ్చు. ర్యాగింగ్‌లో బాధిత విద్యార్థిని అక్రమ నిర్బంధానికి గురిచేసి అతన్ని గాయపరిస్తే నిందితునికి రెండేళ్ల వరకు జైలు శిక్ష, రూ.ఐదు వేల వరకు జరిమానా విధింపబడతాయి. ఇదే నేరంలో భాగంగా ఒక విద్యార్థిని బలవంతంగా తీసుకెళ్లడం, అతనికి/ఆమెకు తీవ్రగాయం కలుగజేయడం లేదా మానభంగం చేయడం, ప్రకతి విరుద్ధమైన లైంగిక చర్య జరిగితే ఐదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.పది వేల వరకు జరిమానా విధించటానికి ఈ సెక్షన్‌లో అవకాశముంది. ర్యాగింగ్ సందర్భంలో మరణించడం, ఆ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నా జీవిత ఖైదు లేదా పదేళ్ల వరకు జైలుశిక్ష, రూ.50 వేల వరకు జరిమానా విధింపబడతాయి.



సెక్షన్-4లో పేర్కొన్న ఏ తరహా జైలుశిక్షకు గురైనా, నేరం చేసిన వ్యక్తి విద్యార్థి అయిన పక్షంలో అతన్ని కళాశాల నుంచి సస్పెండ్ చేస్తారు. అదేవిధంగా జైలుశిక్ష ఆరు నెలలకు మించి విధింపబడితే నేరం చేసిన విద్యార్థికి మరే ఇతర విద్యాసంస్థల్లో గానీ, కళాశాలలో గానీ ప్రవేశం లభ్యం కాదు. దీంతో ఆ విద్యార్థి భవిష్యత్ అవకాశాలను పూర్తిగా కోల్పోతాడు. ఇదేకాక ఏ విద్యార్థి అయినా తాను ర్యాగింగ్‌కు గురయ్యానని కళాశాల అధ్యక్షుడికి, నిర్వాహకునికి సమాచారం అందించినా సంబంధిత అధ్యక్షుడు, నిర్వాహకుడు విచారణ చేసిన తర్వాత తనకు అందిన ఫిర్యాదు వాస్తవమేనని నిర్ధారణ అయినప్పుడు నిందిత విద్యార్థులను వెంటనే కళాశాల నుంచి అవసరమైనంత కాలం సస్పెండ్ చేయవచ్చు. ఈ దిశలో అధ్యక్షుడు లేదా నిర్వాహకుని నిర్ణయానికి తిరుగులేదు. పై విధంగా సమాచారం అందుకున్న అధ్యక్షుడు లేదా నిర్వాహకుడు సరైన చర్య తీసుకోవడంలో విఫలమైనా లేదా తన బాధ్యతను నిర్లక్ష్యం చేసినా, ర్యాగింగ్ నిందితునికి సెక్షన్-4లో ఉదహరించబడిన శిక్షలనే ఈ అధికారులకు కూడా వేయాలని సెక్షన్-7 స్పష్టం చేస్తుంది. బాధిత విద్యార్థి, ర్యాగింగ్ పర్యవసానంగా ఆత్మహత్య చేసుకుంటే, ర్యాగింగ్ చేసిన వ్యక్తులు ఈ ఆత్మహత్యను ప్రేరేపించినట్లుగా నేరం మోపబడుతుంది.

ఇండియన్ పీనల్ కోడ్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ఇతర ప్రత్యేక చట్టాలలోని నిబంధనలు, శిక్షించదగిన నేరమయ అంశాలను ర్యాగింగ్ చట్టం కింద నేర అంశాలతో జోడించడం జరుగుతుంది. ఈ చట్టానికి అనుగుణంగా విద్యాసంస్థలన్నింటిలోనూ ర్యాగింగ్‌ను నిషేధిస్తూ ఉత్తర్వులు 2002లో జారీ చేయబడ్డాయి.

రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ 2006 సెప్టెంబరు 16న అన్ని జిల్లా న్యాయసేవాధికార సంస్థలను తమ ప్రాంతాల్లోని వత్తి విద్యా కళాశాలలు, విద్యా సంస్థలు, జిల్లా కలెక్టర్ల వద్ద నుంచి ర్యాగింగ్ నిరోధానికి సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం తాము తీసుకున్న చర్యలను గురించి నివేదిక సమర్పించాల్సిందిగా కోరింది. జిల్లా న్యాయసేవాధికార సంస్థలు, తాలుకా న్యాయ సేవా కమిటీలు, న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన ప్రతి కళాశాలలోనూ ర్యాగింగ్ నిషేధ సంఘాలను ఏర్పరచి ర్యాగింగ్ నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు కషి చేస్తున్నాయి. ర్యాగింగ్ మూలంగా బాధిత విద్యార్థులే కాక ఈ నేరానికి పాల్పడిన విద్యార్థుల భవిష్యత్ అవకాశాలు ప్రమాదంలో పడతాయి. ర్యాగింగ్ అకత్యాల నుంచి విద్యార్థి లోకాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది.

ఎస్‌సి, ఎస్‌టి వేధింపుల నిరోధక చట్టం

ప్రజాశక్తి - శ్రీకాకుళం

రాజ్యాంగంలో ఆర్టికల్ 17 ప్రకారం అంటరాని తనం నిషేధం. దీనికి అనుగుణంగా పార్లమెంట్ 1995లో అంటరానితనం నిషేధ చట్టం రూపొందించింది. ఈ చట్టాన్ని 1976లో పౌరహక్కుల చట్టంగా మార్చారు. ఈ చట్టం కేవలం అంటరానితనాన్ని గురించి మాత్రమే ప్రతిపాదించింది. అంతేకాక అంటరానితనాన్ని పాటించినా, ప్రోత్సహించినా విధించే శిక్షలు ఈ చట్టంలో అతి తక్కువగా ఉన్నాయి. ఈ చట్టం ప్రకారం కనీస శిక్ష 30 రోజులు జైలు, జరిమానా. గరిష్ఠంగా శిక్ష ఆరు నెలల జైలు శిక్ష, జరిమానా, రెండూ నిర్దేశించిన శిక్షలు తక్కువగా ఉండడంతో అంటరానితనం తగ్గలేదు. పైగా వేధింపులు పెరిగాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని 1989 సెప్టెంబరు 11న ఎస్‌సి, ఎస్‌టి వేధింపుల నిరోధక చట్టాన్ని రూపొందించారు. దీని ప్రకారం ఎస్‌సి, ఎస్‌టిలపై చేసే వేధింపులు శిక్షార్హమైన చర్యగా పరిగణించారు.

చిన్న నేరాలు - శిక్షలు

ఈ చట్టం ప్రకారం ఎస్‌సి, ఎస్‌టి కానివారు వారిపై కింద పేర్కొన్న ఆకృత్యాలకు పాల్పడితే వాటిని చిన్న నేరాలుగా పరిగణించి శిక్షిస్తారు. తినకూడని పదార్థాలు తినాలని, తాగకూడని పదార్థాలు తాగాలని బలవంతం చేయడం. కులం పేరుతో అవమానించడం. ఇళ్లలో చెత్తచెదారాలను పారబోయడం, ఇంటి నుంచి నెట్టివేయడం, ఆస్తులను ఆక్రమించుకోవడం, బేగార్, వెట్టిచాకిరి చేయించడం, అభీష్టానికి వ్యతిరేకంగా ఓటు వేయాలని బలవంతం చేయడం, ఎస్‌సి, ఎస్‌టి మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడడం, ఎస్‌సి, ఎస్‌టిలు ఉపయోగించే చెరువులు, బావులు, రిజర్వాయర్లు, కాలువలను కలుషితం చేయడం. బహిరంగ ప్రదేశాల్లో ప్రవేశంపై నిషేధం విధించడం. పై నేరాలకు పాల్పడితే కనీసం ఆరు నెలల నుంచి గరిష్ఠంగా ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధించవచ్చు. రూ.2,500 నుంచి 25,000 వరకు జరిమానా, రెండూ కలిపి విధించవచ్చు.

కింద పేర్కొన్న చర్యలను ఈ చట్టం ప్రకారం నేరంగా పరిగణించి శిక్ష విధిస్తారు. మరణశిక్ష, యావజ్జీవ కారాగార శిక్ష పడే అవకాశం ఉన్న తప్పుడు కేసులు బనాయించడం, అటువంటి కేసుల్లో సాక్ష్యం చెప్పడం. అది తప్పుడు కేసు అని కేసు పరిశీలనలో ఉండగా... నిరూపితమైతే కేసు పెట్టిన వారికి, సాక్ష్యం చెప్పినవారికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తారు. ఒకవేళ మరణశిక్ష విధించిన తరవాత తప్పుడు కేసు అని నిరూపితమైతే కేసు పెట్టినవారికి, సాక్ష్యం చెప్పినవారికి మరణశిక్ష విధిస్తారు.



ఏడేళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉన్న తప్పుడు కేసు పెట్టినా... లేక ఆ కేసులో సాక్ష్యం చెప్పినా అలాంటి వారికి ఆరు నెలల నుంచి ఏడేళ్ల వరకు జైలు శిక్ష, రూ.25,000 జరిమానా విధించవచ్చు. ఎస్‌సి, ఎస్‌టి ఇళ్లకు ఆకతాయితనంగా నిప్పుపెట్టినా, వారి ఇళ్లపై పేలుడు పదార్థాలు విసిరినా ఆరు నెలల నుంచి ఏడేళ్ల వరకు జైలు శిక్ష రూ.25000 వరకు జరిమానా విధించవచ్చు. ఆకతాయి చర్య వల్ల సంబంధిత నివాసం పూర్తిగా నాశనమైతే రూ.2,50,000 వరకు జరిమానా, యావజ్జీవ కారాగార శిక్ష కూడా విధించవచ్చు. ఒక ప్రభుత్వోద్యోగి ఈ చట్టంలో పేర్కొన్న నేరాలకు పాల్పడితే ఆ నేరానికి సంబంధించిన శిక్షతో పాటు అధనంగా ఏడాది జైలు శిక్ష విధిస్తారు. ఒక ప్రభుత్వోద్యోగి సమక్షంలో వేధింపులు జరుగుతుండగా దానిని నివారించడానికి ప్రయత్నించకపోతే ఆరు నెలల నుంచి ఏడాది వరకు జైలు శిక్ష విధించవచ్చు. ఒక వ్యక్తి ఈ చట్టం ఆధారంగా శిక్షకు గురైన తరవాత కూడా అదే నేరానికి పాల్పడితే ఆ నేరానికి సంబంధించిన గరిష్ట శిక్షతో పాటు అదనంగా ఏడాది జైలుశిక్ష విధిస్తారు. వేధింపులకు పాల్పడిన ఒక నేరస్థుడు శిక్ష అనుభవించిన తరవాత తిరిగి వేధింపులకు పాల్పడతాడని భావిస్తే... ఆ వ్యక్తిని ఆ ప్రాంతం నుంచి మూడేళ్ల వరకు బహిష్కరించవచ్చు. ఈ సమయంలో అతడు ఆ ప్రాంతంలోకి ప్రవేశించే ప్రయత్నం చేస్తే ఏడాది జైలు శిక్ష, బహిష్కరణ కాలాన్ని పొడిగిస్తారు.

ప్రత్యేక న్యాయస్థానాలు

చట్టంలో పేర్కొన్న నేరాలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ కోర్టులను ఏర్పాటు చేయవచ్చు. వాటి ఏర్పాటుకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించాలి. కొన్ని సందర్భాల్లో అవసరమైతే జిల్లాల్లో ఉండే సెషన్స కోర్టులనే ప్రభుత్వం ప్రత్యేక కోర్టులుగా ప్రకటించవచ్చు. ఈ సెషన్స్ కోర్టుల్లో బాధితుల తరపున వాదించడానికి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నియమించాలి. అతడికి అడ్వకేట్‌గా కనీసం ఏడేళ్ల అనుభవం ఉండాలి. ఈ చట్టం కింద నమోదైన కేసులను స్పెషల్ కోర్టులు రెండేళ్ల లోపు పరిష్కరించాలి.

ప్రభుత్వ బాధ్యతలు

ఈ చట్టాన్ని అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కింద చర్యలు చేపట్టాలి. వేధింపులు తరచూ జరిగే ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో వేధింపుల నివారణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి. దానికి జిల్లా మేజిస్ట్రేట్, కలెక్టర్, డిఎస్‌పి అధ్యక్షుడిగా వ్యవహరించాలి. బాధితులకు ఉచిత న్యాయ సహాయం అందించే ప్రక్రియలో భాగంగా కోర్టు ఖర్చులే కాకుండా కోర్టుకు వచ్చి వెళ్లడానికి టిఎ, డిఎ చెల్లించాలి. ఈ ఖర్చులను బాధితుడి తరపున సాక్షికి కూడా చెల్లించాలి.

చట్టం అమలవుతున్న తీరు

1990 జనవరి 30 నుంచి ఈ చట్టం అమల్లోకి వచ్చింది. ఇది దేశవ్యాప్తంగా అమలవుతుంది. కానీ, జమ్మూ కశ్మీర్‌కు వర్తించదు. దీని అమలుకు సంబంధించిన సమగ్ర నియమాలను కేంద్ర ప్రభుత్వం 1995 మార్చి 31న ప్రకటించింది. చట్టాన్ని రూపొందించింది కేంద్ర ప్రభుత్వమైనా, దానిని అమలుచేసే బాధ్యత మాత్రం రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఉంటుంది.

కారణాలు

ఫిర్యాదులు తీసుకోవడానికి పోలీసులు ఆసక్తి చూపడం లేదు. కొన్ని సందర్భాల్లో పోలీసులు ఫిర్యాదుదారులపైనే తప్పుడు కేసులు పెడుతున్నారు. బూటకపు ఎనకౌంటర్లు జరుగుతున్నాయి. ఎస్‌సి, ఎస్‌టిల్లో ఉన్న పేదరికం కారణంగా వారు ఇంకా వెట్టిచాకిరి చేస్తూనే ఉన్నారు. అక్కడ వేధింపులకు గురైనా తమ యజమానులపై ఫిర్యాదు చేస్తే ఉపాధి కోల్పోతామనే భయంతో ఫిర్యాదు కూడా చేయడం లేదు. చట్టం అమలు విషయంలో బ్యూరోక్రాట్లలో నెలకొన్న నిర్లిప్తత వల్ల చట్టం సక్రమంగా అమలు కావడం లేదు. కొన్ని సందర్భాల్లో ఉన్నత కులస్తులతో కుమ్మక్కై, దళితులకు, గిరిజనులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారు. అనే స్వచ్ఛంద సంస్థ చేసిన అధ్యయనం ప్రకారం వెట్టిచాకిరిలో నిమగ్నమైన వేలమంది దళిత మహిళలు తమ యజమానుల చేతుల్లో లైంగిక దోపిడికి గురవుతున్నా, ఫిర్యాదు చేసే ధైర్యం చేయలేకపోతున్నారు.

73వ రాజ్యాంగ సవరణతో ఎస్‌సి, ఎస్‌టి మహిళలు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం పొందారు. వీరు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఉన్నత తరగతులు చేసే తప్పుడు ఫిర్యాదులతో అధికారం కోల్పోతున్నారు. దళిత సమస్యలపై విస్తృత రచనలు చేసిన పి.సాయినాథ్ అనే జర్నలిస్టు ప్రకారం ఎస్‌షి, ఎస్‌టిలపై వేధింపులు వేల సంవత్సరాలుగా భారతీయ సమాజంలో ఒక దుస్సాంప్రదాయంగా, దురాచారంగా కొనసాగుతోంది. ఒకే చట్టంతో ఈ వేధింపులను అణిచివేయడం కుదరదు.

కొన్ని సందర్భాల్లో ఈ చట్టం ఆధారంగా ఏర్పాటైన స్పెషల్ కోర్టు న్యాయమూర్తులే కేసులను ఉపసంహరించుకోవాలని బాధితులపై ఒత్తిడి తెస్తున్నారు. ఉదాహరణకు కర్నూలు సెకండ్ అడిషనల్ సెషన్స కోర్టుకు చెందిన ఒక న్యాయవాది ఈ చట్టం ఆధారంగా నమోదైన 40 కేసులను ఐపిసి కేసులుగా మార్చడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ప్రభుత్వాలే తరగతి స్వభావం కలిగి ఉండడంతో ఈ చట్టం అమలును అనుమానించాల్సి ఉంటుంది. కొన్ని రాష్ట్రాల్లో వేధింపులకు సంబంధించిన ఇతర చట్టాల లోపాలతో కూడా చట్టం సమర్థంగా అమలు కావడం లేదు. ఉదాహరణకు ఎపి దేవదాసి నిషేధ చట్టం- 1988, కర్ణాటక దేవదాసి నిషేధ చట్టం-1982. ఈ రెండు చట్టాల్లోనూ దేవదాసిలనే నేరస్తులుగా పరిగణిస్తారు.

2007 జూన్ 14, 15 తేదీల్లో వివిధ రాష్ట్రాల సోషల్ వెల్ఫేర్ కార్యదర్శుల సమావేశంలోనూ, 2008 జనవరి 28న హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ, మధ్యప్రదేశ, మహారాష్ట్ర, తమిళనాడు, పాండిచ్చేరి, అండమానల్లో ఈ చట్టం అమలు తీరుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలోనూ ఈ చట్టాన్ని మరింత సమర్థంగా అమలు చేయడానికి కొన్ని మార్గదర్శక సూత్రాలను సూచించారు.

ప్రతి ప్రభుత్వోద్యోగికి వేధింపుల నివారణపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. యుపిఎస్‌సి, ఎస్ఎస్‌సి నిర్వహించే అన్ని రకాల పోటీ పరీక్షల సిలబస్‌లో ఈ చట్టం గురించి వివరించే అధ్యయనాన్ని తప్పనిసరిగా చేర్చాలి. వేధింపుల నివారణకు ఎనజిఒలను ప్రోత్సహించాలి. కులాంతర వివాహాలకు రూ.50,000 ఇంటెన్సివ్‌గా ఇవ్వాలి. ఇందులో 50 శాతం కేంద్ర ప్రభుత్వం భరించాలి. ఇప్పటికే గుజరాత్‌లో రూ.50,000, గోవాలో రూ.లక్ష, ఆంధ్రప్రదేశ, తెలంగాణలో రూ.10,000 ఇస్తున్నారు. వేధింపుల నివారణ కార్యకలాపాల్లో క్రియాశీలకంగా పాల్గొన్నవారికి రాష్ట్రస్థాయిలో కూడా అవార్డులు ఇవ్వాలి. 2006 నుంచి ఈ విధానం జాతీయ స్థాయిలో అమలవు తోంది. ఇందులో భాగంగా వ్యక్తిగత రివార్డు రూ.2 లక్షలు, ఎనజిఒ రివార్డు రూ.5 లక్షలు జాతీయస్థాయిలో ఇస్తారు. నేషనల్ క్యాంపెయిన్ ఆన్ దళిత రిజిస్ట్ వంటి స్వచ్ఛంద సంస్థల కార్యకలాపాలను మరింత విస్తరింపచేయాలి.

బాలల చట్టాలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

రాజ్యాంగం బాలలకు ఎన్నో హక్కులు ఇచ్చిన సంగతి మనకు తెలుసు. బాలల చట్టాలు కూడా అనగా బాల కార్మిక నిషేధ చట్టం, బాల్య వివాహ నిషేధ చట్టం, జువైనల్ జస్టిస్ చట్టం, వ్యభిచార నిరోధక చట్టం మొదలైన ఎన్నో చట్టాలు బాలలకు రక్షణ కల్పిస్తున్నాయి.

బాలలు హక్కుల రక్షణ కమిషన్ చట్టం 2006 ప్రకారం దేశంలో రాష్ట్రంలో బాలల కమిషన్లు ఏర్పరచాలి. బాలలకున్న అన్ని హక్కులను రక్షించాలి. హక్కుల ఉల్లంఘన జరిగితే చర్యలు తీసుకోవడం, బాలల హక్కులు ఏ విధంగా రక్షించుకోవాలని పరిశీలించడం, సమర్థవంతంగా అమలు కావడం కోసం చర్యలను సూచించాలి. కొన్ని ప్రమాదాలు, విపత్తు బారిన పడిన పిల్లల విషయంలో అనగా తీవ్రవాదం, హింస, దాడులు, ప్రకృతి వైపరీత్యాలు, హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితులు, వ్యభిచార బాధితులు, నిర్లక్ష్యానికి, చిత్రహింసకు గురికావడం మొదలైన కేసుల్లో, అనాథ బాలలు, వివక్షకు, తీవ్రంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలు, జువైనల్ పిల్లలు, ఖైదీల పిల్లలు తదితరుల విషయాల్లో తగిన చర్యలు సూచించడం ఈ కమిషన్ యొక్క లక్ష్యాలు. కానీ ఇప్పటికీ బాలల విషయంలో హక్కులు పూర్తిగా అమలు కావడం లేదు. నేటికీ బాల్య వివాహాలు జరుగుతూనే ఉన్నాయి.



ఇటీవల జరిగిన జాతీయ ఆరోగ్య కుటుంబ సర్వేలో 32 శాతం పిల్లలకు 18 శాతంలోపు పెళ్లిళ్ల జరుగుతున్నాయని తేలింది. ఉత్తరాంధ్రలో బాల్య వివాహాలు జరుగుతున్నట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి. ప్రత్యూష వంటి అమ్మాయిలు వేధింపులకు, సొంత తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల చేతుల్లో హింసకు గురౌతున్నారు. అసలు బాలలకు కొన్ని హక్కులున్నట్లు వారి కోసం ఒక కమిషన్ ఉన్నట్లు అవగాహన లేని వారు 90 శాతం మంది ఉన్నారు. పాఠశాలల్లో చదువు పేరుతో హింస జరుగుతూనే ఉంది. ప్రభుత్వ రక్షణ గృహాలు ఘోర దుస్థితిలో ఉన్నట్లు వాటిని పరిరక్షించాలని, వసతులు మెరుగు పరచాలని హైకోర్టులో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం నడిచింది. ఆ కేసులో హైకోర్టు కొన్ని చర్యలను సూచించింది. ఆ విధంగా చట్టాలు అమలు కావాలంటే కోర్టులు జోక్యం చేసుకుని పరిరక్షించాల్సి వస్తుంది.

భారతదేశంలో పౌష్టికాహార లోపం కారణంగా ప్రతి ఏటా ఐదేళ్లలోపు వయస్సున్న చిన్నారులు పది లక్షల మంది చనిపోతున్నారని ఐక్యరాజ్య సమితి ధృవీకరించింది. దక్షిణ ఆసియా దేశాల్లో భారత పరిస్థితి మరింత దారుణంగా ఉందని నివేదికలు కలవరపెడుతున్నాయి. ఆ తర్వాత స్థానాల్లో ఉన్న ఆఫ్ఘన్, పాకిస్తాన్ దేశాల్లో పౌష్టికాహార లోపం తీవ్రంగానే ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి.

'సేవ్ ద చిల్డ్రన్' అనే స్వచ్ఛంద సంస్థ చేసిన అధ్యయనం ప్రకారం పొరుగుదేశం బంగ్లాదేశ్‌లో, ఎన్నో అంశాల్లో వెనుకంజలో ఉన్న ఆఫ్రికా దేశమైన డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో కూడా పౌష్టికాహార లోపం తీవ్ర సమస్యగా లేదు. భారత్‌లో పౌష్టికాహార లోపం ఎక్కువగా ఉందని తేలింది. బాల కార్మిక చట్టాలు, వ్యభిచార నిరోధక చట్టాలు, దేవదాసి చట్టాలు అమలు కావడం లేదు. ఈ చట్టాల అమలుకు కఠిన చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇటీవల రాష్ట్రాలకు సూచించింది.

గాజుల తయారీ పరిశ్రమల్లో బాల కార్మికుల వినియోగంపై, వ్యభిచార నిరోధక చట్టం ద్వారా పునరావాసం కల్పించబడిన వారి సంక్షేమం కోసం చర్యలు కోరుతూ హైకోర్టులో పిల్ 138/15, అలాగే జైలులో శిక్ష అనుభవిస్తున్న వారి పిల్లలు, మానసిక వికలాంగుల, నిర్భాగ్యుల, అనాథ పిల్లల సంక్షేమం కోసం పిల్ 238/2015, పిల్ 63/2015 వ్యభిచార చట్టం పటిష్ట అమలు కోసం దాఖలు చేయబడ్డాయి.



ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవ శ్రీ న్యాయమూర్తులకు, సహన్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
పి.ఎస్. గాంధీ (సాల్మాన్)
సీనియర్ న్యాయవాది, ఆదివారంపేట, రాఘవేంద్రస్వామి గుడి ఎదురుగా, శ్రీకాకుళం,
సెల్ : 9848063543
బి.టి. ఫణీంద్ర
అడ్వకేట్స్, శ్రీకాకుళం
పాలకుల శ్రీనివాస
న్యాయవాది, శాలివీధి, ఇలిసిపురం, శ్రీకాకుళం,
సెల్ : 9440426661


ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవ శ్రీ న్యాయమూర్తులకు, సహన్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అందరికీ ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
మీ..
శ్రేయోభిలాషి
సోంపేట


ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవ శ్రీ న్యాయమూర్తులకు, సహన్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
ఎం. అప్పారావు
న్యాయవాది, ఆలిండియా లాయర్స్ యూనియన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు (AILU)
కొత్తూరు, సెల్ : 9441868672


ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవ శ్రీ న్యాయమూర్తులకు, సహన్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
పాలిశెట్టి మురళీకృష్ణ
న్యాయవాది, శ్రీకాకుళం


ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవ శ్రీ న్యాయమూర్తులకు, సహన్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అందరికీ ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
భైరి దామోదరరావు
సీనియర్ న్యాయవాది, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, శ్రీకాకుళం, సెల్ : 9440112790


ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవ శ్రీ న్యాయమూర్తులకు, సహన్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అందరికి ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
ఆగూరు ఉమామహేశ్వరరావు
న్యాయవాది, ఫాజుల్‌బేగ్‌పేట, గుజరాతీపేట, భద్రమ్మగుడి దగ్గర, శ్రీకాకుళం, సెల్ : 9440436496
పెరూరి నాగేశ్వరరావు
న్యాయవాది, శ్రీకాకుళం.


ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవ శ్రీ న్యాయమూర్తులకు, సహన్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గురుబెల్లి క్రిష్ణారావు
B.Com., BL
Ex అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఎ.జి.పి)
టెక్కలి, ఫోన్: 9491929077.
సంజీవి ధర్మరాజు
M.A., BL., B.Ed
న్యాయవాది, టెక్కలి,
సెల్: 9182366025.


ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవ శ్రీ న్యాయమూర్తులకు, సహన్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అందరికీ ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
జి. నరసింహమూర్తి
Advocate, SRIKAKULAM
కె. అమ్మినాయుడు
Advocate, SRIKAKULAM
ఎం. సుధాభాల
Advocate, SRIKAKULAM
ఆర్. జ్యోతి కుమారి
Advocate, SRIKAKULAM


ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవ శ్రీ న్యాయమూర్తులకు, సహన్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
బి. మురళీకృష్ణ
న్యాయవాది, శ్రీకాకుళం,
సెల్ : 7032834233.


ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవ శ్రీ న్యాయమూర్తులకు, సహన్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అందరికీ ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
పైడి సాయిరాజ్
BA., BL
Ex Asst Government Pleader, (AGP)
Tekkali Cell: 9885942150


ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవ శ్రీ న్యాయమూర్తులకు, సహన్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అందరికీ ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
సంబార్ల జగన్నాయకులు
న్యాయవాది, టెక్కలి
ఎల్. బాలకృష్ణ
బి.ఎ., ఎల్.ఎల్.బి.
న్యాయవాది, టెక్కలి


ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
గౌరవ శ్రీ న్యాయమూర్తులకు, సహన్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అందరికీ ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
దవళ విజయలక్ష్మి
న్యాయవాది
ధవళకాలనీ, గొర్లెవారివీధి, శ్రీకాకుళం,
సెల్: 9440683517, 9704986089
దవళ ఆనందరావు
న్యాయవాది,
ధవళకాలనీ, గొర్లెవారివీధి, శ్రీకాకుళం,
సెల్ : 9866523659
దవళ ప్రవల్లిక
M.Tch., LLB
న్యాయవాది, శ్రీకాకుళం,
సెల్ : 9154279357
దవళ ప్రవల్లిక
BBA., LLB
న్యాయవాది, శ్రీకాకుళం,
సెల్ : 9154279356


ప్రపంచ న్యాయదినోత్సవ శుభాకాంక్షలు
చిగురుపల్లి రామమోహన్
సీనియర్ న్యాయవాది, శ్రీకాకుళం,
సెల్ : 9440116221
పి. రమణమ్మ
న్యాయవాది
శ్రీకాకుళం,
ఎం.ఆర్. ఎస్. సూర్యకళ
న్యాయవాది
శ్రీకాకుళం,
సి. హెచ్ సరళ
న్యాయవాది
శ్రీకాకుళం,
పి. రాజమనోహర్
న్యాయవాది
శ్రీకాకుళం,
జె. రాజేష్ కుమార్
న్యాయవాది
శ్రీకాకుళం,
ఎస్. భీమరావు
న్యాయవాది
శ్రీకాకుళం,
జి. శ్రీను
న్యాయవాది
శ్రీకాకుళం,
టి. సుశీల
న్యాయవాది
శ్రీకాకుళం,